
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
16
సోమవారం 21 ఆగస్టు 2017




పాత రూ. 50 నోట్లు చెల్లుతాయి

- స్పష్టం చేసిన బ్యాంకర్లు
- కొత్త నోట్ల ప్రకటనతో ప్రజల్లో చర్చ

16



కొత్త నోటు ఊహా చిత్రం



'రెవెన్యూ'చేతికి దీపం

- అర్హుల ఎంపిక బాధ్యత తహసీల్దార్లకు
- ఎంపీడీవోలను తప్పిస్తూ ఉత్తర్వులు
- ఇక తహసీల్ కార్యాలయంలోనే దరఖాస్తులు
- జాప్యాన్ని నివారించేందుకు సర్కారు చర్యలు

ఇకనుంచి సిలిండర్ కోసం దరఖాస్తు చేసి నెలల తరబడి ఎదురు చూడనక్కర్లేదు. లబ్ధిదారు ఎంపిక సరిగ్గా ఉందనుకుంటే దరఖాస్తు చేసిన కొన్ని రోజుల్లోనే మీ తలుపుతడుతుంది. నిరుపేదలకు అందించే దీపం పథకంలో జాప్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇప్పటివరకు బాధ్యతలు నిర్వర్తించిన ఎంపీడీవోలను తప్పించి తహసీల్దార్లకు అప్పగిస్తుంది. పౌర సరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ కావడంతో ఇప్పటి నుంచి లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను రెవెన్యూ అధికారులు చేపట్టనున్నారు.

2

పర్వతారోహకుడికి సన్మానం



చిన్నశంకరంపేట అమరవీరుల స్తూపం వద్ద బస్వరాజ్‌ను సన్మానిస్తున్న నాయకులు, పోలీసులు

4 లో

జోరు వాన

- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కురుస్తున్న వర్షాలు
- జిల్లాలో సగటున 43 మి.మీ
- అత్యధికంగా మెదక్‌లో 79.5 మి.మీ. నమోదు
- అల్పపీడన ద్రోణి ప్రభావమే కారణం

16



మెదక్‌లో కురుస్తున్న వర్షం

జీవో 223ను రద్దు చేయాలి

ఎస్టీయూ జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి

మెదక్ అర్బన్: ఏకీకృత సర్వీస్ రూల్స్ వచ్చినందున విద్యాశాఖ ఒకే గొడుగు కిందికి రావడం జరిగిందని, అర్హత గల ఉపాధ్యాయులకు కళా శాల అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలని ఎస్టీయూ జిల్లా అసోసి యేట్ అధ్యక్షుడు మల్లారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. సర్వీస్ రూల్స్ రాకముందు విడుదలైన జీవో 223ను వెంటనే రద్దుచేసి గతంలోని జీవో 302 ప్రకారం ఉపాధ్యాయులకు కళాశాలలో 40 శాతం అధ్యాపకులుగా పదోన్నతులు కల్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలను మూసివేయడం కారణంగా ప్రైవేటు స్కూళ్ల పటి ష్టమవుతాయన్నారు. కార్యక్రమంలో మెదక్, చిన్నశంకరంపేట, కొల్చారం అధ్యక్షులు యాదవరెడ్డి, శివప్రసాద్, నాగరాజు, మండల ప్రధాన కార్యదర్శి సిద్దిరాములు, జిల్లా అదనపు కార్యదర్శి సాయిలు పాల్గొన్నారు.

‘రెవెన్యూ’ చేతికి దీపం

- **అర్హుల ఎంపిక బాధ్యత తహసీల్దార్లకు**
- **ఎంపీడీవోలను తప్పిస్తూ ఉత్తర్వులు**
- **ఇక తహసీల్ కార్యాలయంలోనే దరఖాస్తులు**
- **జాప్యాన్ని నివారించేందుకు చర్యలు చేపట్టిన సర్కారు**

మెదక్ అర్బన్: నిరుపేదలకు అందించే దీపం పథకంలో జాప్యాన్ని నివారించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఇప్పటివరకు బాధ్యతలు నిర్వర్తించిన ఎంపీడీవోలను బాధ్యతల నుంచి తప్పించి తహసీల్దార్లకు అప్పగిస్తూ జూలై చివరి వారంలో పౌర సరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి. దీంతో ఇప్పటి నుంచి లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను రెవెన్యూ అధికారులు చేపట్టనున్నారు.

ప్రభుత్వం రాయితీపై నిరుపేదలకు దీపం కనెక్షన్లను అందిస్తోంది. ప్రస్తుతం ఈ పథకం లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర జాప్యం జరుగుతున్నందున దీనిని అధిగమించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఎంపీడీవోలను బాధ్యతల నుంచి తప్పిస్తూ రెవెన్యూ అధికారులకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. జిల్లా వ్యాప్తంగా 20 మండలాల్లో 19 గ్యాస్ ఏజెన్సీలున్నాయి. వీటి పరిధిలో దీపం పథకం కింద 46,722, సింగిల్ గ్యాస్ కనెక్షన్లు 35,144, డబుల్ కనెక్షన్లు 26,389 ఉన్నాయి. గ్యాస్ కనెక్షన్లు లేని నిరుపేదలు జిల్లాలో ఎందరో ఉన్నారు. వాటికోసం ఎదురు చూస్తున్నారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత నెలల తరబడి నిరీక్షించాల్సి వస్తోంది. ఈ జాప్యాన్ని నివారించేందుకు తహసీల్దార్లకు బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు విధివిధానాలపై తహసీల్దార్లతో రెండు, మూడ్రోజుల్లో సమావేశం నిర్వహించనున్నారు.



గతంలో ఇలా..

దీపం పథకం కోసం గ్రామీణ ప్రాంతాల ప్రజలు మండల పరిషత్ కార్యాలయంలో, పట్టణ ప్రాంతాల వారు పురపాలక సంఘం కార్యాలయంలో దరఖాస్తు చేసుకునే వారు. అనంతరం ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఆ దరఖాస్తులను పరిశీలించి వారు స్థానికులా.. కాదా? అన్న విషయాన్ని పరిగణలోకి తీసుకొని జాబితాను సిద్ధం చేసేవారు. ఈ జాబితాను ఎంపీడీవోలకు, జిల్లా పౌర సరఫరాల అధికారులకు పంపించగా అక్కడి నుంచి జాబితాను జిల్లా మంత్రికి పంపి, తుది జాబితాను తయారు చేసి కనెక్షన్లు మంజూరయ్యేసరికి ఎంతో సమయం పట్టేది. ఎంపికైన లబ్ధిదారులు సిలిండర్ కోసం రూ. 1450, రెగ్యులేటర్ కోసం రూ. 150, గ్యాస్ ఏజెన్సీ డీలర్లకు అందించగానే కనెక్షన్లు ఇచ్చేవారు.

జాప్యాన్ని నివారించడానికి..

దీపం కనెక్షన్ల మంజూరులో జాప్యాన్ని నివారించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. లబ్ధిదారుల ఎంపిక బాధ్యతలను ఎంపీడీవోల నుంచి తహసీల్దార్లకు అప్పగించింది. ఇకపై దీపం కనెక్షన్ కోసం తహసీల్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంది. గతంలో దీపం కనెక్షన్ల లబ్ధిదారుల జాబితాను తయారుచేసి ఉన్నతాధికారులకు పంపించేవారు. దీంతో పాటు రాజకీయ జోక్యం ఉండేది. లబ్ధిదారుల ఎంపికలో తీవ్ర జాప్యం జరిగేది. దీంతో అర్హులు నష్టపోవాల్సి వచ్చేది. కొత్త విధానంలో జాప్యం ఉండదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. రెవెన్యూ కార్యాలయంలో ఉన్న ఈపీడీఎస్ విధానంలో ఆధార్ ఆధారంగా ఎల్‌పీజీ, నాన్‌ఎల్‌పీజీ అనే విషయాన్ని పరిశీలించి, దరఖాస్తు దారుడు అర్హుడా? లేక అనర్హుడా? అనే విషయాన్ని పరిశీలిస్తారు. అనంతరం తహసీల్దార్ లాగిన్ నుంచి లబ్ధిదారుల జాబితాను జిల్లా పౌరసరఫరాల అధికారికి పంపుతారు. వారు స్థానికంగా ఉన్నా గ్యాస్ డీలర్లకు జాబితా అందిస్తారు. దీంతో ఎలాంటి జాప్యం లేకుండా గ్యాస్ కనెక్షన్ పొందవచ్చు.

త్వరలో విధి విధానాలపై సమావేశం

- రేవతి, డీఎస్‌వో

గతంలో ఎంపీడీవోలకు దరఖాస్తు చేసుకోవాల్సి ఉండేది. కనెక్షన్ల మంజూరులో జాప్యం జరుగుతుండడంతో ప్రభుత్వం నూతన విధానాన్ని ప్రవేశపెట్టింది. ఇక నుంచి దీపం పథకం కోసం తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలి. విధివిధానాలపై రెండు, మూడు రోజుల్లో జేసీ, తహసీల్దార్లతో సమావేశం నిర్వహించనున్నారు.

తపాలా సమ్మెతో నిలిచిన సేవలు

- **డిమాండ్ల పరిష్కారంకోసం ఐదు రోజులుగా ఉద్యోగుల ఆందోళన**
- **జిల్లా అంతటా స్తంభించిన సేవలు**
- **ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు**

వెల్దుర్తి: తమ న్యాయమైన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం నెరవేర్చాలని ఈ నెల 16వ తేదీ నుంచి అఖిల భారత గ్రామీణ తపాలా సంఘం ఉద్యోగ పిలుపుమేరకు గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఐదు రోజులనుంచి గ్రామీణ తపాలా సేవలు స్తంభించిపోయాయి. దీంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. తపాలా శాఖలో గ్రామీణ డాక్ సేవలు కీలకం. గ్రామీణులకు ఉత్తరాల రూపంలో వచ్చే సమాచారాలను ఏ రోజుకారోజు చేర వేయడంలో వీరిదే కీలకపాత్ర. సాంకేతికంగా అభివృద్ధి చెందిన ప్రస్తుత సమయంలో గ్రామీణులకు ఈ సేవలే ప్రధానం.

కార్యాలయాల్లో నిలిచిపోయిన సేవలు

గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మెతో జిల్లాలో 22 సబ్ పోస్టాఫీస్‌లు ఉండగా 250 మంది తపాలా ఉద్యోగులు పనిచేస్తున్నారు. ఈ సబ్ పోస్టాఫీస్‌లు మాసాయిపేట, కాళ్లకల్, మక్కరాజ్‌పేట, నార్సింగి, తూప్రాన్, చేగుంట, అక్కన్నపేట, రామాయంపేట, హవేళీఘణపూర్, రంగంపేట, రాజిపల్లి, మాచవరం, యూసుఫ్‌పేట, పాపన్నపేట, టేక్మాల్, మెదక్, మెదక్ టౌన్‌తో పాటు మరో ఐదు కేంద్రాల్లో ఉన్నాయి. ఈ సమ్మె వల్ల అన్ని చోట్ల సేవలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రధానంగా పొదుపు ఖాతాలు, ఆర్‌డీలు, నూతన ఖాతాలు తెరవడం, బీమా, సుకన్యసమృద్ధి యోజన, మనియార్డర్ల పంపిణీ, రిజిస్ట్రర్ పోస్టులు, సాధారణ ఉత్తరాలకు ఆటంకం ఏర్పడింది. అలాగే గ్రామీణ ప్రాంతాల్లో తపాలా పోస్టాఫీస్ ద్వారా ఇచ్చే ఆసరా పెన్షన్లు ఇవ్వడంతో వృద్ధులకు, వికలాంగులు, వితంతువులకు ఇవ్వాల్సిన పెన్షన్లు నిలిచిపోయాయి. మరికొన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు కూడా తపాలా శాఖ ద్వారా కూలీ డబ్బులు ఇవ్వడంతో వీరంతా తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. తాము గ్రామీణ స్థాయిలో పనిభారం ఎక్కువగా చేస్తున్నా ఏడో వేతన కమిటీని అమలు పర్చడంలో కేంద్ర ప్రభుత్వం అలసత్వం అవలంభిస్తుందని పలువురు గ్రామీణ తపాలా ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేశారు.


సమ్మె చేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

డిమాండ్లు పరిష్కరించేదాక సమ్మె ఆపం

- మజార్, డివిజన్ ప్రధాన కార్యదర్శి



మా న్యాయమైన డిమాండ్లు, వేతనాలను పెంచే వరకు నిరవధిక సమ్మె ఆగదు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు పనిగంటలను పెంచి, వేతనాలు కూడా పెంచాలి. పదవీ విరమణ అనంతరం పెన్షన్ అందిం చాలి. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగమని మంచి భవిష్యత్తు ఉందనుకుంటే వెట్టి చాకిరీ తప్ప మా బతుకులు మారడం లేదు.

శ్రమ దోపిడీకి గురవుతున్నాం

- మల్లయ్య, డివిజన్ అధ్యక్షుడు



ఎన్నో ఏళ్లుగా జీడీఎస్ ఉద్యోగులు శ్రమ దోపిడీకి గురవుతున్నారు. 1977-96 సంవత్సరాల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ప్రభుత్వం బేఖాతరు చేసింది. ఇప్పటి వరకు సివిల్ సర్వెంట్ హోదా కల్పించకుండా ప్రభుత్వం తపాలా శాఖలు కాలయాపన చేస్తున్నాయి.

వేతనాలు సరిపోక ఇబ్బందులు

-ఆంజనేయులు, డివిజన్ కార్యదర్శి



తపాలా శాఖలో ఎన్నో ఏళ్లుగా చాలీచాలని వేతనాలతో గ్రామీణ తపాలా ఉద్యోగులుగా పనిచేస్తున్నాం. వేతనాలు చాలక మా బతుకులు దుర్భరంగా మారాయి. మా సమస్యలు పరిష్కరించే వరకు విధుల్లో పాల్గొనం.

ఏడో వేతన కమిటీ అమల్లో జాప్యం

- అశోక్‌గౌడ్, డివిజన్ నాయకుడు



గ్రామీణ తపాలా శాఖ ఉద్యోగులకు న్యాయం కల్పించేందుకు ఏడో వేతన కమిటీ అమలు పర్చడంలో కేంద్రం అలసత్వం వహిస్తుంది. మా సమస్యలు తీర్చేవరకు గ్రామీణ తపాలా సేవలు స్తంభింపజేస్తాం. కమిలేశ్ కేంద్ర కమిటీ ఇచ్చిన నివే దిక అమలయ్యే వరకు నిరవధిక సమ్మె కొనసాగిస్తాం. సివిల్ సర్వెంట్ ఉద్యోగులతో సమానంగా మాకు వేతనాలు కల్పించాలి.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు
దరఖాస్తుల ఆహ్వానం

● జిల్లా విద్యాశాఖాధికారి సరోజినీదేవి

మెదక్ అర్బన్: ఉత్తమ ఉపాధ్యాయ జిల్లాస్థాయి అవార్డులకు జిల్లాలోని నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి సరోజినీదేవి ఓ ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 5న ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఈ అవార్డులను అందజేస్తామని ఆమె తెలపారు. దరాఖాస్తు చేసుకునే వారు 15 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేయాలన్నారు. దరఖాస్తు చేసుకునే ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు మండల విద్యాధికారి ద్వారా, ఉన్నతపాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత ప్రధానోపాధ్యాయుల ద్వారా, ప్రధానోపాధ్యాయులు జిల్లా విద్యాశాఖాధికారి ధ్రువీకరించిన ప్రతిపాదనలను 26వ తేదీలోపు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.

జాతీయ రహదారిపై ఒంటె కళేబరం



రహదారి పక్కన ఉన్న ఒంటే కళేబరం

కంది: నిత్యం వాహనాల రద్దీ ఉండే 65వ నెంబర్ జాతీయ రహదారిపై ఐఐటీ, హైదరాబాదు ఎదుట గుర్తు తెలియని వ్యక్తులు ఒంటే కళేబరాన్ని ఆదివారం విడిచివెళ్లారు. వాహనదారులు ఆ కళేబరం నుంచి వచ్చే దుర్వాసనకు ముక్కు మూసుకుని వెళ్తున్నారు. నాలుగు రోజుల క్రితం ఆ ఒంటె మృతిచెందినట్లు తెలుస్తున్నది.

అంగన్‌వాడీలంటే చులకనెందుకు?

● యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి



సమావేశంలో మాట్లాడుతున్న విజయలక్ష్మి

సంగారెడ్డి రూరల్: "అంగన్‌వాడీ కార్యకర్తలంటే అధికారులకు ఎందుకంత చిన్నచూపు" అని అంగన్‌వాడీ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయలక్ష్మి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సంగారెడ్డిలోని సుందరయ్య భవన్‌లో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కార్యకర్తలను ఎలాంటి కారణాలు లేకుండా అధికారులు విధుల నుంచి తొలగిస్తున్నారని, మెమోలు ఇస్తున్నారని అన్నారు. అంగాన్‌వాడీలను కాదని రేషన్ డీలర్ల ద్వారా సరుకులు పంపిణీ చేయాలనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలను విలీనం చేయకూడదని, కనీస వేతనాలు రూ.18వేలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాజయ్య, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మంగ, ఏసుమని, విజయ, జయమ్మ, మంజుల, సుజాత, స్వాతి పాల్గొన్నారు.

సెప్టెంబర్ 12న జిల్లాస్థాయి సైన్స్ సెమినార్

మెదక్ అర్బన్: అన్ని యాజమాన్యాల్లోని 8,9,10 తరగతుల విద్యార్థులకు సైన్స్ సెమినార్ పాఠశాల స్థాయిలో నిర్వహించి ఈనెల 30న నిర్వహించే మండలస్థాయి సెమినార్‌కు ప్రథమ స్థానం సాధించిన విద్యార్థులను పంపాలని డీఈవో సరోజినీదేవి, జిల్లాసైన్స్ అధికారి రాజిరెడ్డి తెలిపారు. మండలస్థాయిలో మొదటిస్థానం సాధించిన విద్యార్థులను సెప్టెంబర్ 12న జిల్లాకేంద్రంలో ప్రభుత్వ బాలికల పాఠశాలలో నిర్వహించే జిల్లా స్థాయి సెమినార్‌కు పంపాలన్నారు. స్వచ్ఛభారత్‌లో సైన్స్, టెక్నాలజీ పాత్ర-అవకాశాలు, సవాళ్లు అనే అంశంపై సెమినార్ ఉంటుందన్నారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో హైదరాబాద్‌లో నిర్వహించే సెమినార్‌లో పాల్గొంటారన్నారు.

శతాధిక వృద్ధురాలి మృతి



పాపమ్మ (ఫైల్)

అల్లాదుర్గం: అల్లాదుర్గం మండల కేంద్రంలో శనివారం రాత్రి శతాధిక వృద్ధురాలు మృతిచెందారు. గ్రామానికి చెందిన కసుకంటి పాపమ్మ(104) అనారోగ్యంతో తన నివాసంలో తదిశ్వాస విడిచారు. ఆమె ఇక లేరన్న బాధతో బంధువులు సంబంధికులు విలపించారు.

సినిమాలు

నర్సాపూర్

సాయి — జయ జానకి నాయక

శ్రీనివాస — నేనే రాజు నేనే మంత్రి

రామాయంపేట

సంతోష్ — నక్షత్రం

సాయిరామ్ — ఫిదా

పెద్దశంకరంపేట

లక్ష్మి — జయ జానకి నాయక

మెదక్

సినీమ్యాక్స్ — ఫిదా

గంగినేని — నేనే రాజు నేనే మంత్రి

సాగర్ — లై

సిద్దేశ్వరుడికి 24 గంటల జలాభిషేకం



సిద్దేశ్వరుడికి జలాభిషేకం చేస్తున్న అర్చకులు

హవేళీఘణపూర్: మండల పరిధి ముత్తాయికోట గ్రామంలోని సిద్దేశ్వరస్వామి ఆలయంలో వర్షాల కోసం స్వామివారికి 24 గంటల పాటు జలాభిషేకం, పూజా కార్యక్రమాలను నిర్వహించారు. శనివారం రాత్రి 7 నుంచి ఆదివారం రాత్రి 7 గంటల వరకు ఈ కార్యక్రమాలు జరిగాయి. సమీప గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని వర్షాలు సమృద్ధిగా కురియాలని స్వామివారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమాలను ఆలయ పూజారి గోవింద్‌మహరాజ్ సమక్షంలో నిర్వహించారు.

హాస్టళ్లలో సమస్యలను పరిష్కరించాలి

- టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్



హాస్టల్ విద్యార్థులతో మాట్లాడుతున్న టీజీవీపీ నేత వినోద్‌కుమార్

హవేళీఘణపూర్: హాస్టళ్లలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని టీజీవీపీ జిల్లా అధ్యక్షుడు వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బూర్గుపల్లి గ్రామ బీసీ హాస్టల్‌ను ఆదివారం సందర్శించి, విద్యార్థుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వసతిగృహాల్లో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం ఆచరణలో అమలు చేయకపోవడం విడ్డూరమన్నారు. హాస్టళ్లలో తాగునీరు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. వెంటనే తాగునీటి సమస్యను తీర్చాలని కోరారు. బూర్గుపల్లి హాస్టల్‌లో శిథిలావస్థలో ఉన్న మరుగుదొడ్డి సంపు నుంచి వస్తున్న దుర్వాసనతో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, పరిసరాలను శుభ్రం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో టీజీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీజీవీపీ నాయకులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దుచేసి..

ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

- సెప్టెంబరు 1న జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా
- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ తీర్మానం

హవేళీఘణపూర్: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నేతలు సంగయ్య, శ్రీనివాస్‌రావు అన్నారు. ఆదివారం వారు జిల్లా కేంద్రంలోని టీపీటీఎఫ్ కార్యాలయంలో 'పెన్షన్ విద్రోహ దినం' వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. పెన్షన్ భిక్షం కాదని, ఉద్యోగి, ఉపాధ్యాయుల హక్కు అన్నారు. సెప్టెంబరు 1న నల్లబ్యాడ్జీలు ధరించి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని వారు పిలుపునిచ్చారు. సీపీఎస్‌ను రద్దు చేయకపోతే 2019 ఎన్నికల్లో ప్రభావవంతంగా పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర, జిల్లా, మండల బాధ్యులు రమేశ్, రాంకిషన్, యాదగిరి, పద్మారావు, మండల కమిటీల సభ్యులు ప్రవీణ్, కిషన్, గోపాల్, శ్రీనివాస్, బాగన్న, శ్రీనివాస్‌రెడ్డి, శేషాద్రి, గణేష్, శేఖర్, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నేతలు

చిత్తడి రోడ్లతో తండాల్లో నరకం

- కొద్దిపాటి వర్షానికే బురదమయం
- జారి పడుతున్న చిన్నారులు, వృద్ధులు
- సీసీ, బీటీకి నోచని తండాల్లోని రోడ్లు

అల్లాదుర్గం: గ్రామీణ రహదారుల నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వివిధ పథకాల ద్వారా లక్షలాది రూపాయల నిధులను మంజూరు చేస్తున్నా గిరిజన తండాల్లోని రహదారులు మాత్రం బాగుపడడం లేదని అల్లాదుర్గం మండలంలోని పలు తండాలవాసులు వాపోతున్నారు. అధికారుల నిర్లక్ష్యమో.. పాలకుల అలసత్వమో గాని ముప్పారం గిరిజన తండాలోని రోడ్డు చినుకు పడితే చిత్తడిగా మారిపోతాయి. కొద్దిపాటి వర్షానికే బురదగా మారటంతో స్థానికులు అడుగుతీసి అడుగేయలేని దుస్థితి నెలకొంది. ప్రధానంగా అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులతో పాటు వృద్ధులు ఈ బురద రోడ్లలో జారిపడిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. రోడ్డు విషయమై అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా పట్టించుకోవటం లేదని, ఆ తండా నాయకులు తెలిపారు.

ఇదిలా ఉంటే అల్లాదుర్గం గ్రామ పంచాయతీ పరిధిలోని గాండ్లబావి గిరిజన తండా రోడ్డు సైతం వర్షాకాలంలో చిత్తడిగా మారుతోంది. ఈ రోడ్డుకు పలుమార్లు మట్టి(మొరం) పనులు చేయించిన అధికారులు బీటీ రోడ్డు, సీసీ రోడ్డును నిర్మించలేక పోయారని తండావాసులు పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి తమ ఇబ్బందులను గుర్తించి, తండాల్లోని రోడ్లను మరమ్మతులు చేయించాలని ఆయా తండాల ప్రజలు కోరుతున్నారు.



చిత్తడిగా మారిన ముప్పారం తండా రోడ్డుపై నడుస్తున్న చిన్నారులు

ప్రమాదాలకు గురవుతున్నాం

- మారోనిబాయి, ముప్పారం గిరిజన తండా



కొద్దిపాటి వర్షానికే రోడ్డు చిత్తడిగా మారడంతో ప్రమాదాలకు గురవుతున్నాం. అధికారులు మాత్రం పట్టించుకోవటం లేదు. అంగన్‌వాడీ కేంద్రానికెళ్లే చిన్నారులు ఈ రోడ్డులోనే వెళ్లాలి. స్థానికులంతా ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

- గోపాల్, ఎంపీటీసీ సభ్యుడు



దశాబ్దాల కాలంగా తండాలో రోడ్డు సరిగా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడి రోడ్డ పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాం. రోడ్డ నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ కూడా ఇచ్చారు.

కిలిమంజారో పర్వతారోహకుడికి ఘన సన్మానం

- టీఆర్ఎస్ నాయకులు, పోలీసు అధికారుల అభినందనలు
- పర్వతంపై జాతీయ జెండా, టీఆర్ఎస్ జెండాను ఎగరవేశా
- ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహణే లక్ష్యం
- పర్వతారోహకుడు బస్వరాజ్



పర్వతాన్ని ఎక్కుతున్న బస్వరాజ్(ఫైల్)

చిన్నశంకరంపేట: కిలిమంజారో పర్వతారోహకుడు బస్వరాజ్‌ను నాయకులు, పోలీసులు ఘనంగా సన్మానించారు. పర్వతారోహణ అనంతరం చిన్నశంకరంపేటకు చేరుకున్న బస్వరాజ్‌కు టీఆర్ఎస్ నాయకులు, పోలీసు అధికారులు స్వాగతం పలికి, అభినందనలు తెలియజేశారు. మండల పరిధిలోని టీమందాపూర్ గ్రామానికి చెందిన బీమరి బస్వరాజ్ దక్షిణాఫ్రికాలోని కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం చిన్నశంకరంపేటకే గర్వకారణమని అధికారులు, నాయకులు ప్రశంసించి పూలమాలలు, శాలువాతో సన్మానించారు. బస్వరాజ్ మాట్లాడుతూ బీపెడ్ చదువుతున్నప్పుడు పర్వతారోహణపై ఆసక్తి కలిగిందన్నారు. ఇందుకోసం శిక్షణ పొంది ఈ నెల 11న కిలిమంజారో పర్వతాన్ని అధిరోహించడం ప్రారంభించి, 15న 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను ఎగరవేశామన్నారు. 14వ తేదీన సైతం పర్వతారోహణ చేసిన వారిలో తెలంగాణకు చెందిన ముగ్గురు ఉన్నారన్నారు. 15వ తేదీ జాతీయ జెండాను ఎగరవేసిన బృందంలో తెలంగాణ నుంచి తానొక్కడినే ఉన్నానని, టీఆర్ఎస్ జెండాను సైతం అక్కడ ఎగరవేశానని చెప్పారు. పర్వతారోహణకు సహకరించిన డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, స్థానిక నాయకులు, అధికారులకు రుణపడి ఉన్నాన్నారు. 2018, ఏప్రిల్‌లో ఎవరెస్టు పర్వతారోహణం చేయనున్నట్లు బస్వరాజ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, నాయకులు రాంరెడ్డి, సిద్దిరాములు, చిన్నసిద్దాగౌడ్, రమేశ్ గౌడ్, లక్ష్మాగౌడ్, సర్పంచులు చిలుక నాగరాజు, బీమరి దశరథ్, బీమరి రమేశ్, ప్రభాకర్, ఏదుల్ మియా, యాదగిరి, ఎస్ఐ ప్రకాశ్‌గౌడ్ పాల్గొన్నారు.

'సెప్టెంబరు 1న పెన్షన్ విద్రోహ దినం'

మెదక్ అర్బన్: రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి, పాత విధానాన్ని కొనసాగించాలని టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు కామిని రమేశ్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబరు 1న కలెక్టరేట్ల ఎదుట ధర్నాలు నిర్వహించి ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. ఆ రోజును పెన్షన్ విద్రోహ దినంగా ప్రకటించాలన్నారు.

బజరంగ్‌దళ్ సభకెళ్లిన కార్యకర్తలు

రామాయంపేట: నగరంలో జరిగే బజరంగ్‌దళ్ సభకు ఆదివారం ఉదయం పలు వాహనాల్లో వీహెచ్‌పీ, బజరంగ్‌దళ్ ప్రతినిధులు, కార్యకర్తలు వెళ్లారు. అంతకుముందు రామాయంపేటలోని జాతీయ రహదారిపై ర్యాలీ నిర్వహించారు. సభకెళ్లిన వారిలో పబ్బ సత్యం, పడకంటి సంగమేశ్వర్, భాను, ఎర్ర ముత్యాలు, పుట్టి మల్లేశం తదితరులు ఉన్నారు.



సభకు వెళ్తున్న కార్యకర్తలు

రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడ?

- తెలంగాణ జేఏసీ జిల్లా అధ్యక్షుడు సడిమెల యాదగిరి

చిన్నశంకరంపేట: రెండు లక్షల ఉద్యోగాలు ఎక్కడని టీజేఏసీ జిల్లా అధ్యక్షుడు సడిమెల యాదగిరి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆదివారం పేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వంపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం తొలి సమావేశంలో అసెంబ్లీ సాక్షిగా రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తానన్న హామీ ప్రకటనకే పరిమితమైందన్నారు. క్యాలెండర్ ఏర్పాటు చేయాలని టీజేఏసీ డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. టీఆర్ఎస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా కాంట్రాక్టు ఉద్యోగులను క్రమద్ధీకరణ చేయాలని లేదా సమాన పనికి సమాన వేతనం అని ప్రకటించిన కేంద్రప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేయాలన్నారు. ప్రభుత్వం ఉద్యమ ఆకాంక్షల మేరకు పనిచేయకుండా భూ దందా, మాఫియాను పెంచి పోషిస్తోందని యాదగిరి ఆరోపించారు. మెదక్ పట్టణంలో అక్రమ లేఅవుట్లకు వత్తాసు పలుకుతున్న మున్సిపల్ అధికారులు అసలైన వాటికి నోటీసులు జారీ చేయడం బాధాకరమన్నారు. అక్రమ లేఅవుట్ల జాబితాను త్వరలో జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తామన్నారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు దూడ యాదేశ్వర్, బాల్‌రాజుగౌడ్, మండల నాయకులు శర్వారెడ్డి, డీలర్ నర్సింలు, రాంచంద్రం, బిక్షపతి, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టీజేఏసీ నాయకులు

‘ఆదర్శ’లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

టేక్మాల్: టేక్మాల్‌లోని ఆదర్శ పాఠశాలలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ పెద్ది జానకీరాం తెలిపారు. 2017-18 విద్యాసంవత్సరానికి 6, 7, 9, 10 తరగతులతో పాటు ఇంటర్మీడియెట్ మొదటి సంవత్సరంలో చేరాలనుకునే విద్యార్థులు ఈ నెల 23వ తేదీలోగా దరఖాస్తులను పాఠశాలలో అందజేయాలన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణోత్సవం



శివపార్వతుల కల్యాణోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

టేక్మాల్: మండలంలోని దన్నారం గ్రామ శివారులో గల శ్రీ కాశీఅన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో ఆదివారం శివపార్వతుల కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం ప్రత్యేక పూజలు, వేదమంత్రాలతో స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. శివపార్వతుల ఉత్సవ మూర్తులకు పట్టువస్త్రాలు సమర్పించి కల్యాణోత్సవాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సప్తభజన కార్యక్రమం జరిగింది. పూజారి అంజయ్యస్వామి ఆధ్వర్యంలో ఈ వేడుకలను నిర్వహించారు. ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది.

మెదక్-అక్కన్నపేటకు బస్సులు నడపాలి

● **ఆర్టీసీ డీఎంకు రైల్వే సాధన సమితి వినతి**

మెదక్ అర్బన్: మెదక్ నుంచి అక్కన్నపేట రైల్వేస్టేషన్ వరకు ఆర్టీసీ బస్సులు నడపాలని రైల్వే సాధన సమితి జిల్లా అధ్యక్షుడు సుభాష్‌చంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఆర్టీసీ డీఎం శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మెదక్ నుంచి రామాయంపేట వైపునకు వెళ్లే బస్సులు అక్కన్నపేట రైల్వేస్టేషన్ వరకు వెళ్లి, తిరిగి మెదక్‌కు వచ్చేవన్నారు. ప్రస్తుతం బస్సులు రైల్వేస్టేషన్‌కు వెళ్లకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పాతబస్టాండ్‌లోకి ఇన్‌కమింగ్ బస్సులు వెళ్లడం లేదన్నారు. బస్‌డిపో వద్ద మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయని, ప్రయాణికులకు సరిపడా కొత్త మరుగుదొడ్లను నిర్మించాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రం ఇచ్చినవారిలో సమితి సభ్యులు ఎంఎల్ఎన్‌రెడ్డి, నర్సింగరావు, యాదగిరి, శ్రీనివాస్ ఉన్నారు.

సామూహికంగా సత్యనారాయణస్వామి వ్రతం

పెద్దశంకరంపేట: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని పెద్దశంకరంపేట మండలం కొప్పోల్ గ్రామంలోని ఉమాసంగమేశ్వర ఆలయంలో ఆదివారం సత్యనారాయణస్వామి వ్రతాన్ని సామూహికంగా నిర్వహించారు. భక్తులు కోనేటిలో పవిత్ర స్నానమాచరించి స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు, చేశారు. వేద పండితుల మంత్రోచ్ఛరణలతో దాదాపు 50 మంది దంపతులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. స్వామి వారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ అన్నదాన కార్యక్రమం చేపట్టింది. పెద్దశంకరంపేటతో పాటు అల్లాదుర్గం, కల్హేర్, రేగోడు, పాపన్నపేట మండలాల ప్రజలు స్వామివారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయకమిటీ చైర్మన్ పద్మాబాపురాజు, విఠల్, నర్సింలు, సంగమేశ్వర్, రాములు, పూజారి సంగప్ప తదితరులున్నారు.



సత్యనారాయణస్వామి వ్రతంలో పాల్గొన్న భక్తులు

‘మిత్ర 80’ ఆత్మీయ సమ్మేళనం

- టేక్మాల్ జడ్పీహెచ్‌ఎస్‌లో 1980 బ్యాచ్ పదో తరగతి విద్యార్థుల అపూర్వ కలయిక
- 36 ఏళ్ల తరువాత కలిసిన స్నేహితులు
- చిన్ననాటి జ్ఞాపకాలతో ఆత్మీయ పలకరింపులు
- కుటుంబసభ్యులతో కలిసి ఉల్లాసంగా గడిపిన మిత్రులు
- విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం
- పాఠశాల ఆవరణలో మొక్కలను నాటిన పూర్వవిద్యార్థులు



విద్యాబుద్ధులు నేర్పిన గురువులతో పూర్వవిద్యార్థులు

టేక్మాల్: స్నేహమేరా జీవితం.. స్నేహమేరా శాశ్వతం అంటూ టేక్మాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1979-80 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం తమ పాఠశాలలో కలుసుకున్నారు. 36 ఏళ్ల తరువాత కలిసిన స్నేహితులను చూసి ఒక్కసారిగా పట్టలేని ఆనందాన్ని పొందారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ మనసారా మాట్లాడుకున్నారు. భుజం భుజం కలిపి పాఠశాల ప్రాంగణమంతా కలియదిరుగుతూ చిన్ననాటి జ్ఞాపకాలను, అల్లరి చేష్టలను గుర్తుచేసుకుని తనివితీరా నవ్వుకున్నారు. వీరంతా కుటుంబ సభ్యులతో కలిసిరావడంతో అందరినీ పరిచయం చేసుకున్నారు. సంతోషంతో నిండిన మనసులతో ఉల్లాసంగా గడిపారు. ఏయే ఉద్యోగాలు, వృత్తుల్లో స్థిరపడ్డారో మాట్లాడుకున్నారు. పిల్లల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి గురువులను ఘనంగా సన్మానించారు. తమ పాఠశాలకు ఏ అవసరమున్నా తమవంతు సహకారం అందిస్తామన్నారు. గురువులను ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. వారి ఆశీస్సులతోనే తాము మంచి జీవితాన్ని గడుపుతున్నామని తమ తమ అభిప్రాయాలను తెలిపారు. అప్పటి ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకోసం ఆ రోజుల్లో వారిని దండించినా గుర్తుపెట్టుకుని ఆహ్వానించడం తమకెంతో ఆనందానిచ్చిందన్నారు. వారు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు. అనంతరం పూర్వవిద్యార్థులందరు పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ కోసం ట్రీగార్డులను ఏర్పాటు చేశారు.



పాఠశాల ఆవరణలో మొక్కను నాటుతున్న పూర్వవిద్యార్థులు

ఎంతో సంతోషంగా ఉంది

– ఇందిర, పూర్వవిద్యార్థిని



36 ఏళ్ల తర్వాత చిన్ననాటి స్నేహితులను చూసి సంతోషంతో కళ్లు చెమర్చాయి. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించడం సంతోషాన్నిచ్చింది. ఇలాంటి రోజు వస్తుందని కలలో కూడా అనుకోలేదు.

మళ్లీ కలుస్తామని అనుకోలేదు

– సత్యం, పూర్వవిద్యార్థి



పూర్వవిద్యార్థులందరం కుటుంబసభ్యులతో వచ్చి కలుసుకుంటామని ఎన్నడూ ఊహించలేదు. మిత్రులందరినీ చూడగానే చెప్పలేని ఆనందం కలిగింది. ఇకపై అందరం కలిస్తూ ఉండాలని కోరుకుంటున్నాను.

పెద్దశంకరంపేటలో 64.4 మి.మీ వర్షపాతం

- చిత్తడిగా మారిన రహదారులు
- ఇబ్బందులెదుర్కొంటున్న ప్రజలు

పెద్దశంకరంపేట: మండల కేంద్రంలో శనివారం నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు 64.4 మిల్లీమీటర్ల వర్షం కురిసిందని తహసీల్దార్ కార్యాలయ అధికారులు తెలిపారు. శనివారం రాత్రి కురిసిన వర్షంతో పెద్దశంకరంపేటలోని పలు అంతర్గత రోడ్లు చిత్తడిగా మారాయి. ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతల్లో వర్షం నీరు నిలవడంతో వాహనచోదకులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి రహదారులకు మరమ్మతులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.



చిత్తడిగా మారిన అంతర్గత రహదారి

హైదరాబాద్‌కు వెళ్లిన సగర సంఘం నాయకులు

పెద్దశంకరంపేట: హైదరాబాద్‌లోని రవీంద్రభారతీలో సగర విద్యార్థుల ప్రతిభా పురస్కారాల కార్యక్రమానికి పెద్దశంకరంపేటతో పాటు ఖేడ్ డివిజన్ నాయకులు 100 మందికి పైగా ఆదివారం పలు వాహనాల్లో తరలివెళ్లారు. వీరిలో పెద్దశంకరంపేట డివిజన్ నాయకులు అంజయ్యసాగర్, నర్సు సాయిలుసాగర్, నారాయణ, రమేష్, ప్రభు, వెంకన్న, పండరి, శంకర్, అడివయ్య, లక్ష్మయ్య, యాదగిరి, అంజయ్య ఉన్నారు.



హైదరాబాద్‌లో విద్యార్థుల ప్రతిభా పురస్కార కార్యక్రమానికి వెళ్తున్న సగర సంఘం నాయకులు

మున్నూరు కాపు సంఘం ఎన్నిక

రేగోడు: మండల కేంద్రమైన రేగోడులో మున్నూరు కాపు సంఘం ఎన్నికఆదివారం శ్రీ తుల్జాభవానీ ఆలయం వద్ద జరిగింది. సంఘం అధ్యక్షుడిగా నాలచెరువు రాధాకిషన్ ఉపాధ్యక్షుడిగా మల్లేశం, కోశాధికారిగా వెన్నెల రాజు, ప్రధాన కార్యదర్శిగా వెంకటేశం, సలహా దారులుగా మున్నూరి సాయిలు, రాములు, నగేష్, జగదీశ్, మారుతిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

‘మొక్కజొన్న’పై అడవిపందుల దాడి

నిజాంపేట: మండలంలోని నందిగామ గ్రామంలో బాజ మల్లేశం అనే రైతుకు చెందిన రెండెకరాల మొక్కజొన్న పంటను శనివారం రాత్రి అడవి పందులు నాశనం చేశాయి. చేతికందే సమయంలో పంట అడవి పందుల పాలై రూ.60 వేల నష్టం వాటిల్లిందని బాధిత రైతు మల్లేశం విలపించాడు. అధికారులు స్పందించి ప్రభుత్వం తరపున నష్టపరిహారం ఇప్పించాలని వేడుకుంటున్నాడు.



ధ్వంసమైన మొక్కజొన్న పంట



నర్సాపూర్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాజీవ్ జయంతి

నర్సాపూర్: మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ 73వ జయంతిని ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నర్సాపూర్‌లో పార్టీ కార్యాలయంలో రాజీవ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డీసీసీ అధికార ప్రతినిధి ఆంజనేయులుగౌడ్ మాట్లాడుతూ దేశంలో నూతన టెక్నాలజీని ప్రవేశపెట్టిన ఘనత రాజీవ్‌దే అన్నారు. ప్రధానిగా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచాడన్నారు. ముఖ్యంగా 18ఏళ్లకే ఓటు హక్కు తెచ్చి యువతను రాజకీయాల్లో ప్రోత్సహించిన వ్యక్తి అని ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా, నర్సాపూర్ సర్పంచ్ వెంకటరమణారావు, పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్‌గౌడ్, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యంగౌడ్, రెడ్డిపల్లి సర్పంచ్ భరత్, ఎంపీటీసీ సురారంనర్సింలు, నాయకులు అశోక్, శ్రీశైలంయాదవ్, జనార్ధన్, రవిబాబు, రసన్ తదితరులు పాల్గొన్నారు.

తుజాల్‌పూర్‌లో బోనాల ఉత్సవాలు



తుజాల్‌పూర్‌లో పోతరాజుల విన్యాసాలు

నర్సాపూర్‌రూరల్: మండలంలోని తుజాల్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంఄ ఆదివారం ఘనంగా బోనాల ఉత్సవాలు నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల నుంచి బోనాల ఊరేగింపు నిర్వహించి గంగమ్మ తల్లికి సమర్పించారు. ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు యాదగిరి, యాదయ్య, వార్డు సభ్యులు రాజుతో పాటు లక్ష్మయ్య, మల్లేశం, శ్రీశైలం, అశోక్, నగేష్, వెంకటేశ్, రాములు, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చాముండేశ్వరీ ఆలయంలో భక్తుల సందడి

చిలప్‌చెడ్: మండలంలోని చిట్కుల్ సమీపంలోని చాముండేశ్వరీ ఆలయంలో ఆదివారం భక్తుల సందడిగా మారింది. శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.



చాముండేశ్వరీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న భక్తులు

నవరాత్రులను శాంతియుతంగా నిర్వహించాలి

● శాంతి కమిటీ సమావేశంలో శివ్వంపేట, చిలప్‌చెడ్, కౌడిపల్లి ఎస్ఐలు

శివ్వంపేట: వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతియుతంగా జరగడానికి అందరూ పోలీసుశాఖకు సహకరించాలని శివ్వంపేట ఎస్ఐ గంగరాజు పేర్కొన్నారు. ఆదివారం శివ్వంపేటలో నిర్వహించిన శాంతికమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వినాయక చవితి సందర్భంగా మండపాలు ఏర్పాటు చేసే వారు తగు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రతి ఒక్కరూ అనుమతి తీసుకున్నాకే మండపం ఏర్పాటు చేయాలని, ఎటువంటి ప్రమాదాలకు తావు లేకుండా పలు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఏదైనా అనుమానం కలిగితే వెంటనే పోలీసులకు సమాచారమివ్వాలని ఎస్ఐ తెలిపారు.



శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ మల్లయ్య



సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఐ గంగరాజు

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండలంలో ఆయా గ్రామాల్లో నిర్వహించే వినాయక నవరాత్రి ఉత్సవాలను శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ప్రశాంత వాతవరణంలో నిర్వహించుకోవాలని చిలప్‌చెడ్ ఎస్ఐ మల్లయ్య సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ మండపాలు ఏర్పాటు చేసే వారు ఖచ్చితంగా అనుమతులు తీసుకోవాలన్నారు. విద్యుత్ కనెక్షన్ కూడా అనుమతి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు లక్ష్మణ్, అజ్జమర్రి సర్పంచ్ నగేష్, ఫైజాబాద్ సర్పంచ్ రాజు, ఆయా గ్రామాల మండపాల నిర్వహకులు పాల్గొన్నారు.



శాంతికమిటీ సమావేశంలో మాట్లాడుతున్న కౌడిపల్లి ఎస్ఐ శ్రీనివాస్

కౌడిపల్లిలో

కౌడిపల్లి: ప్రశాంత వాతవరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిర్వహంచుకోవాలని ఎస్ఐ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆదివారం కౌడిపల్లిలో ఎస్ఐ ఆధ్వర్యంలో శాంతికమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలకు అసౌకర్యం కలగకుండా నిర్వాహకులు అన్ని జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీపీ ఉపాధ్యక్షుడు సతీష్, ఆయా గ్రామాల సర్పంచులు నర్సింగ్‌రావు, సారస్వప్న, దివ్యమహిపాల్‌రెడ్డి, కాంత తదితరులు పాల్గొన్నారు.

క్విట్‌ఇండియా ఉద్యమంపై నేడు అవగాహన సదస్సు

● హాజరు కానున్న సాహిత్య అకాడమి చైర్మన్ నందినిసిద్ధారెడ్డి

నర్సాపూర్: నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో ఈ నెల 21వ తేదీన క్విట్ ఇండియా ఉద్యమంపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు కృషి విజ్ఞాన్ సంస్థ ప్రతినిధి లక్ష్మీకాంతం, ఎల్లంకి కళాశాల ప్రిన్సిపాల్ అశోక్ తెలిపారు. ఆదివారం వారు విలేకరులతో మాట్లాడుతూ క్విట్ ఇండియా ఉద్యమానికి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా కృషి విజ్ఞాన్ సంస్థ, ఎల్లంకి కళాశాల సంయుక్తంగా ఈ అవగాహన సదస్సు నిర్వహిస్తుందని ఈ సదస్సుకు తెలంగాణ సాహిత్య అకాడమి చైర్మన్, ప్రముఖ కవి నందినిసిద్ధారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరావుతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమానికి సాహిత్య అభిమానులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని సూచించారు.

స్వచ్ఛభారత్ దిశగా మహ్మద్‌నగర్, భుజరంపేట

కౌడిపల్లి: మండలంలోని మహ్మద్‌నగర్, భుజరంపేట గ్రామాలు స్వచ్ఛభారత్ దిశగా అడుగులేస్తున్నాయి. ఆదివారం ఎంపీడీవో సత్యనారాయణ ఆధ్వర్యంలో మహ్మద్‌నగర్, భుజరంపేట గ్రామాల్లో పాలకవర్గం సమావేశాలు ఏర్పాటు చేసి నూరు శాతం మరుగుదొడ్లు నిర్మించి మండలంలో ఆదర్శంగా నిలవాలన్నారు. స్వచ్ఛభారత్‌లో ఎంపిక చేసిన ఐదు గ్రామాల్లో మహ్మద్‌నగర్, భుజరంపేట పంచాయతీల్లో ఇప్పటివరకు 90శాతం వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తయినట్లు తెలిపారు. మరో పదిశాతం వారం రోజులల్లో పూర్తి చేసి స్వచ్ఛ భారత్ పురస్కారం అందుకోవాలని పాలకవర్గానికి ఎంపీడీవో సూచించారు. ఆయా గ్రామాల్లో సంపూర్ణ పారిశుధ్యం సాధించేందుకు ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు మహిపాల్‌రెడ్డి, నాయికోటి కిష్టన్న, పంచాయతీరాజ్ ఏఈ ప్రభాకర్, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



మహ్మద్‌నగర్ పంచాయతీ సభ్యులకు అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

స్వీపర్లు, అటెండర్లను పర్మినెంట్ చేయాలి

● సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య

జోగిపేట: అందోలు నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో కొన్ని ఏళ్ళుగా ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న స్వీపర్లు, అటెండర్లను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి మొగులయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని దశాబ్దాలుగా పనిచేస్తున్నప్పటికీ, వీరికి ఉద్యోగ భద్రత లేదు, నెలవారీగా కనీస వేతనాలు కూడా లేవన్నారు. అందరినీ రెగ్యులరైజ్ చేస్తామంటున్న టీఆర్ఎస్ ప్రభుత్వం, స్వీపర్లు, అటెండర్లను కూడా రెగ్యులరైజ్ చేయాలని మొగులయ్య డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రాములు, గౌస్, లింగం, యాదగిరి, చిన్నా, యాదయ్య తదితరులున్నారు.

వయోజన విద్యా కేంద్రాల తనిఖీ



నర్సాపూర్‌లో పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి

నర్సాపూర్: పట్టణంలోని వయోజన విద్యా కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పరీక్ష కేంద్రాలను రాష్ట్ర పరిశీలకురాలు విజయలక్ష్మి సందర్శించారు. మండలంలోని నర్సాపూర్, చిన్నచింతకుంట, పెద్దచింతకుంట, కాగజ్‌మద్దూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన పరీక్ష కేంద్రాలను ఆమె సందర్శించి పరీక్షల తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ కేంద్రాల్లో విద్యనభ్యసించిన వారికి పరీక్షలు నిర్వహించి ఏ,బీ,సీ గ్రేడుల ఆధారంగా సర్టిఫికెట్లు అందజేస్తామన్నారు. జిల్లాలో 3200 మంది పరీక్షలు రాస్తుండగా మండలం నుంచి 190 మంది రాస్తున్నట్లు చెప్పారు.

ప్రశాంతంగా సాక్షర భారత్ పరీక్షలు

శివ్వంపేట: మండలంలోని సాక్షర భారత్ ఎన్ఐవోఎస్ పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. ఈ సందర్భంగా సాక్షర భారత్ మండల కోఆర్డినేటర్ ప్రవీణ్ మాట్లాడుతూ మండలంలోని 22 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించామని 220 మందికి 197 మంది హాజరయ్యారని తెలిపారు.

గంగాయిపల్లి ముదిరాజ్ సంఘం ఎన్నిక

శివ్వంపేట: మండలంలోని గంగాయపల్లి ముదిరాజ్ సంఘం అధ్యక్షుడిగా బండారు వెంకటేశ్ ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ముదిరాజ్ సంఘం జిల్లా అడహక్ కమిటీ సభ్యుడు పిట్లసత్యానారాయణ, ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు ముద్దగల్ల లక్ష్మీనర్సయ్య సమక్షంలో గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

వివాదాస్పద ప్రదేశాల్లో విగ్రహాలు పెట్టొద్దు

● పీస్ కమిటీ సమావేశంలో తూప్రాన్ ఎస్ఐ పరశురాం

తూప్రాన్‌రూరల్: వినాయక విగ్రహ మండపాలను వివాదంలేని ప్రదేశాల్లోనే ఏర్పాటు చేయాలని, వాటికి పోలీసులు, విద్యుత్‌శాఖ నుంచి అనుమతులు తప్పకుండా తీసుకోవాలని తూప్రాన్ ఎస్ఐ పరశురాం వినాయక ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఉత్సవాల నిర్వాహకులు, ముస్లిం పెద్దలతో పీస్ కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయక మంటపాల వద్ద విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా చూసుకోవాలని, రాత్రి పూట మంటపాల వద్ద కాపలా ఉండాలని, నవరాత్రోత్సవాల రోజుల్లో రాత్రి 10గంటల తర్వాత మైకు సౌండును ఉపయోగించవద్దని ఆయన తెలిపారు. రోడ్లపైన, ఇరుకైన ప్రదేశాల్లో విగ్రహాలను ఏర్పాటు



పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తూప్రాన్ ఎస్ఐ పరశురాం

చేయొద్దని, ప్రైవేటు స్థలాల్లో విగ్రహాలను ఏర్పాటుచేయదలచుకుంటే స్థల యజమాని నుంచి నిరభ్యంతర పత్రం ఉండాలని, నిమజ్జన ఊరేగింపుల్లో డీజే సౌండ్ ఉపయోగించవద్దని తెలిపారు. పోలీసు అధికారులు చెప్పే సూచనలను, నిబంధనలను ఖచ్చితంగా పాటించి భక్తి శ్రద్ధలతో నిమజ్జనోత్సవాలను జరుపుకోవాలని, ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించే విషయంలో తూప్రాన్ మండలం ఇతర మండలాల వారికి ఆదర్శంగా నిలవాలని ఎస్ఐ పరశురాం సూచించారు. అన్ని మతాలను సమానంగా గౌరవించాలని చెప్పారు. బక్రీదు, వినాయక చవితి పండుగలు ఒకేసారి వస్తున్నందున రెండు మతాల వారు సహోదర భావంతో వేడుకలను జరుపుకోవాలని ఆయన తెలిపారు. తూప్రాన్ పట్టణంలో అన్ని విగ్రహాలకు ఒకే రోజు నిమజ్జనం జరిగేలా చూడాలని ఉత్సవాల నిర్వాహకులకు సూచించారు. ప్రశాంతంగా ఉత్సవాలను నిర్వహించే ఉత్సవ కమిటీలకు మండల, పట్టణ స్థాయిలో బహుమతులనిస్తామని ఆయన తెలిపారు.

ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్, ఎంపిపి శ్రీనివాస్, స్థానిక సర్పంచ్ శివమ్మ, మాజీ సర్పంచ్ వెంకట్‌రెడ్డి, మైనారిటీ కమిటీ నాయకుడు సత్తార్, వివిధ గ్రామాల వినాయక ఉత్సవ సమితిల సభ్యులు పాల్గొన్నారు.



కాళ్లకల్‌లో రాజీవ్ నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

ఘనంగా రాజీవ్ జయంతి వేడుకలు

మనోహరబాద్(తూప్రాన్): మనోహరబాద్ మండలంలోని కాళ్లకల్‌లో ఆదివారం యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్‌గాంధీ 73వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక మహాత్మాగాంధీ విగ్రహం వద్ద ఆయన చిత్ర పటాన్ని ఉంచి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీశైలంగౌడ్, క్రిష్ణమాచారి, ఎరుకల నర్సింలు, రమేశ్‌చారి, యూత్ కాంగ్రెస్ నాయకులు నర్సింహాచారి, సర్వీన్‌గౌడ్, ఐలేశ్‌యాదవ్, నాగరాజు, మల్లేశ్, ప్రవీణ్, కార్తిక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బోనాల ఉత్సవాలు



మనోహరాబాద్‌లో బోనాల ఊరేగింపు నిర్వహిస్తున్న గ్రామస్థులు

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండల కేంద్రంలో ఆదివారం ముత్యాలమ్మ, మహంకాళి దేవతలకు ఘనంగా బోనాలను సమర్పించారు. జాతీయ రహదారి పక్కనున్న ముత్యాలమ్మ పురాతన ఆలయాన్ని గ్రామస్థులు పనర్నిర్మించారు, ఈ సందర్భంగా గ్రామ దేవతలకు బోనాల ఉత్సవాన్ని నిర్వహించారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పు చప్పుళ్లతో బోనాల ఊరేగింపు పెద్ద ఎత్తున కొనసాగింది. యువకులు బ్యాండు చప్పుళ్లతో నృత్యాలు చేశారు. బోనాల ఉత్సవంతో మనోహరబాద్ గ్రామంలో పండుగ వాతావరణం ఏర్పడింది.

వెల్దుర్తిలో వనభోజనాల సందడి

వెల్దుర్తి: మండలంలోని అన్ని గ్రామాల్లో శ్రావణ మాసం చివరి ఆదివారం కావడంతో భక్తులు వనభోజనాలకు తరలివెళ్లారు. భక్తులు ఆలయాల్లో దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, ఒడి బియ్యాల సమర్పణ, మొక్కుబడులు సమర్పించుకున్నారు. వెల్దుర్తి దేవతల చెరువు సమీపంలోని గోనె మైసమ్మ ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొన్నది. అమ్మవారికి శ్రావణ మాస మొక్కులు చెల్లించుకొని, ఒడి బియ్యాల సమర్పణ, వన భోజనాలు చేశారు. బస్వాపురం గ్రామం వద్ద వెలసిన భ్రమరాంబికమల్లికార్జున ఆలయం వద్ద వన భోజనాలు చేశారు. మండలంలో అన్ని గ్రామాల్లో శ్రావణ చివరి ఆదివారం వనభోజనాల సందడి నెలకొంది.

27న ఉచిత వైద్యశిబిరం

నార్సింగి(చేగుంట): మండలకేంద్రమైన నార్సింగిలో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరాన్ని ఈనెల 27వ తేదీ ఆదివారం నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ ప్రతినిధులు తెలిపారు. రోటరీ క్లబ్ ఆఫ్ నేషనల్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి ఇంజనీరింగ్ కాలేజీ సౌజన్యంతో ఉచిత వైద్యశిబిరం నిర్వహిస్తున్నామని, కంటి పరీక్షలు నిర్వహించి ఉచింతంగా ఆపరేషన్లు చేయనున్నందున సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

చేగుంట: శ్రావణమాసం చివరిరోజు పురస్కరించుకొని శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. మండలంలోని రెడ్డిపల్లి శివాలయంలో శివలింగానికి భక్తులు పాలు, పంచామృతాలతో అభిషేకాన్ని నిర్వహించారు. ప్రతీ సంవత్సరం శ్రావణమాసం చివరి రోజున శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని గ్రామస్థులు పేర్కొన్నారు. శివలింగానికి నమకం, చమకం ద్వారా ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు.

గ్రామాల్లో కొనసాగుతున్న స్వచ్ఛభారత్



మల్కాపూర్‌లో చిన్నారుల శ్రమదానం

తూప్రాన్/రూరల్: తూప్రాన్, మనోహరబాద్ మండలాల్లోని పలు గ్రామాల్లో ఆదివారం యువకులు, చిన్నపిల్లలు చేపట్టిన శ్రమదానం పనులతో పరిసరాలను శుభ్రం చేశారు. మండలంలోని మల్కాపూర్‌లో యువకులు చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమం 90వ వారానికి చేరుకుంది. ఈసారి చిన్న పిల్లలు కూడా సామాజిక సేవలో పాల్గొని రోడ్డు పక్కన పెరిగిన కలుపు మొక్కలను, చెత్తాచెదారాన్ని తొలగించారు. ఘనపూర్‌లో యువకులు మెయిన్ రోడ్డు పక్కన గుంతలను తీసి మొక్కలను నాటి వాటికి ట్రీగార్డులను ఏర్పాటు చేశారు. యావాపూర్, నాగులపల్లి, కిష్టాపూర్, అల్లాపూర్, మనోహరబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి, చెట్లగౌరారం, దండుపల్లి తదితర గ్రామాల్లో యువకులు స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఘనపూర్‌లో మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటు చేస్తున్న యువకులు



యావాపూర్‌లో చెత్తను తొలగిస్తున్న యువకులు



ముప్పిరెడ్డిపల్లిలో వాటర్ ట్యాంకు వద్ద పిచ్చ మొక్కలను తొలగిస్తున్న యువకులు

తూప్రాన్‌లో మహాలింగార్చన, లక్ష భిల్వార్చన

● భారీగా హాజరైన ఆర్యవైశ్యులు



లక్ష భిల్వార్చనలో పాల్గొన్న ఆర్యవైశ్యులు

తూప్రాన్: పట్టణంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా మహాలింగార్చన, లక్ష భిల్వార్చన కార్యక్రమాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహంకాళి ఆలయం వద్ద ఉన్న ఆర్యవైశ్య సంఘం స్థలంలో ఆదివారం విశేష కార్యక్రమాలు చేపట్టారు. ఉదయ్‌శర్మ ఆధ్వర్యంలో ఈ సందర్భంగా గణపతిపూజ, పుణ్యావాచనం, మంటపారాధన కార్యక్రమాలు చేపట్టారు. ఆనంతరం మహాలింగార్చన, లక్షబిల్వార్చన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమానికి ఆర్యవైశ్యులు పెద్దఎత్తున హాజరై పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధిలు నేతి ఆంజయ్యగుప్తా, చందా లక్ష్మన్‌రావు, శ్రీరాంరంగయ్య, మన్నె ప్రభాకర్, దేవత ఉమాశంకర్, పల్లెర్ల రవీందర్‌గుప్తా, సంఘం మండలాధ్యక్షుడు కొడిప్యాక నారాయణగుప్తా, సంఘం నాయకులు బుక్కా అశోక్, కొవూరి శ్రీనివాస్, నౌవోతు శ్రీనివాస్, దేవత అశోక్, పల్లెర్ల బాలేష్, చందా నారాయణ, నేతి బాలవీరయ్య, కొడిప్యాక నాగరాజు, మాలె కుమార్, కాపర్తి శ్రీనివాస్, సిద్దిరాములు, నారాయణ, శ్రీధర్ పాల్గొన్నారు.



లక్ష్మీగణపతి హోమం నిర్వహిస్తున్న పూజారులు

రుద్రేశ్వరాలయంలో శత రుద్రాభిషేకం

కొండపాక: మండల కేంద్రంలోని రుద్రేశ్వరాలయంలో ఆదివారం శత రుద్రాభిషేకం నిర్వహించారు. వేద పండితులు జనమంచి సీతారామశర్మ ఆధ్వర్యంలో అభిషేకం, పూజ లు నిర్వహించారు. గ్రామానికి చెందిన బాల య్య దంపతులు శత రుద్రాభిషేకం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి, రుద్రేశ్వరాలయ ట్రస్టు ప్రతినిధులు వెంకటరమణ శర్మ, వీరేశం, కనకయ్య పాల్గొన్నారు.

దుద్దెడలో చండీ యాగం

కొండపాక: మండలంలోని దుద్దెడ శం భు ఆలయంలో ఆదివారం చండీ సప్తశతి హో మం నిర్వహించారు. వేద పండితులు గొల్లపల్లి రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో సికింద్రాబాద్‌కు చెందిన వినోద్, చంద్రకళ హోమం నిర్వహించారు. పూజల అనంతరం ఈ సం దర్భంగా ఆలయ నిర్వాహకులు మాట్లాడు తూ ప్రతిఏటా సప్తశతి హోమం నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సేవా సంస్థ ప్రతినిధులు సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, నాయకులు కమ్మరి శ్రీనివాస్, పెద్ది నర్సయ్య, వీ శ్రీనివాస్, దేశాయిరెడ్డి, గోనె శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాలో ఆదివారమూ..

పప్పన్నమే



చేర్యాల కస్తూర్బా పాఠశాల

- చేర్యాల కస్తూర్బా పాఠశాలలో సక్రమంగా అమలుకాని మెనూ
- మూడువారాలుగా ఆదివారం రోజు చికెన్ కరువు
- స్థానికంగా అందుబాటులో ఉండని పాఠశాల ప్రత్యేకాధికారి
- భోజన నిర్వహణతో పాటు కాస్మోటిక్ చార్జీలచెల్లింపులో అవకతవకలు
- సమయపాలనలోనూ నిర్లక్ష్యం... ప్రభుత్వ నిబంధనలు బేఖాతరు
- విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికుల డిమాండ్

చేర్యాల : చేర్యాల మండలకేంద్రంలోని కస్తూర్బా పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందడం లేదు. నిబంధనల మేరకు ఏరోజు నిర్దేశించిన భోజనాన్ని ఆ రోజు అందించాల్సి ఉన్నా పాఠశాల నిర్వహకులు విద్యార్థులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రతీ ఆదివారం చికెన్, బిర్యానీ భోజనం విద్యార్థులకు అందించాల్సి ఉంది. కానీ మూడు వారాలుగా విద్యార్థులకు వీటిని అందించడం లేదు. ఈ మేరకు ఆదివారం కేవలం క్యాబేజీ కూర, చారు, అన్నం మాత్రమే విద్యార్థులకు పెట్టారు. ఇక పాఠశాల ప్రత్యేకాధికారి సల్మా స్థానికంగా అందుబాటులో ఉండాల్సి ఉన్నా, తాపీగా ఉదయం 11 గంటలకు హాజరవుతున్నారనే విమర్శలున్నాయి. పాఠశాల నిర్వహణలో అవకతవకలకు పాల్పడుతున్నా రనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆదివారం మినహా ఇతర రోజుల్లోనూ రెండురోజులు విధిగా నైట్‌డ్యూటీ విధులు నిర్వర్తించాల్సి ఉండగా, కేవలం నాలుగు రోజులు మాత్రమే హాజరవుతున్నారనే ఆరోపణలు ఎదుర్కుంటున్నారు. స్థానికంగా ఉండని కారణంగా ఆమె గైర్హాజరీలోనే రోజూ ఉదయం విద్యార్థులు ప్రార్థన కొనసాగిస్తున్నారు. పాఠశాల ప్రారంభించి ఏళ్లు గడుస్తున్నా ప్రార్థన సమయానికి ఆమె హాజరైన రోజులు వేళ్లమీద లెక్కపెట్టవచ్చుని కొందరు పేర్కొంటున్నారు. ప్రతీ ఆదివారం 100మంది విద్యార్థులకు 10కిలోల చొప్పున చికెన్ తీసుకురావాల్సి ఉన్నా కోతపెట్టి సవరిస్తూ కడుపు కొడుతున్నారు. మూడువారాలుగా పప్పుచారుకే పరిమితం చేయడం చర్చనీయాశంగా మారింది. విద్యార్థులకు ప్రభుత్వం ప్రతినెలా రూ.100 చొప్పున అందించే కాస్మోటిక్ చార్జీల్లోనూ ఒకనెల డబ్బులు ఇవ్వకుండా చేతివాటం ప్రదర్శిస్తున్నారనే ఆరోపణలున్నాయి. పాఠశాలను సక్రమంగా నిర్వర్తించాల్సిన ప్రత్యేకాధికారే విధుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తుండటంతో సిబ్బంది పరిస్థితి ఏవిధంగా ఉంటుందో అర్థమవుతోంది. ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుండడంతో సిబ్బందికి ఆమె మధ్య మనస్పర్థలు రావడంతో గతేడాది పరీక్ష ఫలితాలు కూడా సరిగ్గా రాలేదనే వాదనలు వినిపిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఆమె ఆధ్వర్యంలోనే నిర్వహించాల్సి ఉన్నిన సెలవు తీసుకోకుండానే గైర్హాజరయ్యారు. తప్పనిసరి పరిస్థితుల్లో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ పతాకావిష్కరణ చేశారు. విద్యార్థులకు అందించే భోజనం విషయంలో కూడా కక్కుర్తికి పాల్పడటంతో పలువురు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఇదిలాఉండగా గతంలో పాఠశాల నిర్వహకుల నిర్లక్ష్యం వలన పలువురు విద్యార్థునులు అస్వస్థతకు గురవ డం దుమారం రేపింది. మరో విద్యార్థిని తేలుకాటుకు గురైనా స్థానికంగా అందుబాటులో లేకపోవడంతో సిద్దిపేటకు తరలించారు.

పాఠశాలను పరిశీలించిన సీఆర్పీ

ఆదివారం స్థానిక కస్తూర్బా పాఠశాల విద్యార్థినీలు చికెన్‌కు నోచుకోలేదు. ఈ విషయం పై పాఠశాల ప్రత్యేకాధికారి సల్మాను 'ఆంధ్రజ్యోతి' ఫోన్‌లో వివరణ కోరగా రేపు పాఠశాలకు వచ్చి సమాధానం చెబుతానని పేర్కొనడం గమనార్హం. ఇదే విషయాన్ని ఎంఈవో రాములుకు తెలపడంతో మహిళా సీఆర్పీని పాఠశాల పరిశీలనకు పంపించారు. విద్యారులు భోజనంలో చికెన్ బదులుగా క్యాబేజీ కూర, చారు తినడాన్ని ఆమె పరిశీలించారు. ఈ విషయాన్ని ఎంఈవో రాములుకు ఆమె తెలిపారు. ఉన్నతాధికారులు స్పందించి పాఠశాల నిర్వహణ తీరుతో పాటు భోజన అమలులో నెలకొన్న అవకతవకలపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

నాయకుడు పాటిస్తే జనం ఆచరిస్తారు. ఇది నిత్య సత్యం. అందుకు హరీశ్‌రావే నిలువెత్తు సాక్ష్యం. అందుకే ఆయన ఆచరిస్తాడు.. ప్రజలు పాటిస్తారు. జనం నాడిని పట్టుకున్న మంత్రి హరీశ్‌రావు హరితహారంలో కొత్త ఒరవడి సృష్టించాడు. పుట్టిన రోజైనా.. సంస్మరణ సభ అయినా ఒక మొక్క నాటండి అని సందేశమిస్తూ ఉంటాడు. దాన్ని మొదట ఆయనే చేసి చూపించాడు. ఇక జనంతో పాటు ప్రజాప్రతినిధులు ఇప్పుడు ఆ బాటలోనే వెళ్తున్నారు. సందర్భం వస్తే మొక్క నాటేస్తున్నారు. అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మంత్రి ఆశయాన్ని సాధిస్తున్నారు. ప్రతి ప్రాంతంలో పచ్చదనంపరుచుకునేలా పాటుపడుతున్నారు.



ఆదర్శం: తన పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న మంత్రి హరీశ్‌రావు (ఫైల్)



'మొక్క'వోని దీక్ష..

వనమే ప్రతిచోట

- హరితహారంలో కొత్త ఒరవడి
- జనంలో స్ఫూర్తిని నింపిన మంత్రి హరీశ్‌రావు
- జన్మదినాలను పురస్కరించుకుని మొక్కలు నాటుతున్న ప్రజలు
- ప్రేరణతో ముందడగే స్తోన్న జనం
- అంతటా పచ్చదనమే

సిద్దిపేట టౌన్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారాన్ని ప్రజలు ఉద్యమంలా ముందుకు తీసుకెళ్తున్నారు. రాష్ట్ర భారీనీటిపారుదల శాఖ మంత్రి హరీశ్‌రావు ఇచ్చిన స్ఫూర్తితో అందరూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తున్నారు. మూడు సంవత్సరాలుగా మంత్రి తన జన్మదినం సందర్భంగా మొక్కలను నాటుతూ ప్రజల్లో, టీఆర్ఎస్ శ్రేణుల్లో స్ఫూర్తిని నింపుతున్నారు. మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను ఇప్పటికే అన్ని రంగాల్లో రాష్ట్రానికే ఆదర్శంగా నిలిపారు. 'ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే సకాలంలో వర్షాలు కురవాలి.. వర్షాలు కురవాలంటే మొక్కలు నాటాలి' అంటూ మంత్రి హరీశ్‌రావు పెద్దఎత్తున ప్రజలను, నాయకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ వస్తున్నారు. బహిరంగ సభల్లో, సమావేశాల్లోనైనా మొక్కల గురించే ప్రధానంగా ప్రసంగిస్తున్నారు. చెట్లు లేనిది మానవ జీవితం లేదని ఎన్నో సందార్భాల్లో ఆయన పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి

పుట్టిన రోజున ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మంత్రి ఎన్నోసార్లు పిలుపునిచ్చారు. ఈ మాట ఇటు నాయకుల్లో, అటు ప్రజల్లో, అధికారుల్లో స్ఫూర్తిని నింపింది. ఆయన చెప్పిన మాటను జనమంతా పాటిస్తున్నారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, సీట్లు పంచడం బోకేలు ఇవ్వడం అనేది పాత పద్ధతి. మొక్కలు నాటడం అనే నూతన ఒరవడిని సృష్టించింది మంత్రి హరీశ్‌రావు దీనికి శ్రీకారం చుట్టారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మునిసిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, అంబటి వెంకట్ గౌడ్, బర్ల మల్లికార్జున్, నాయకులు గుండు శ్రీనివాస్, నాయకం వెంకటేశ్, గుడాల శ్రీకాంత్, సాకి ఆనంద్, వేలేటి రాధాకృష్ణశర్మ తదితరులే కాకుండా అనేక మంది తమ పుట్టిన రోజున మొక్కలు నాటారు.

మంత్రి ముందు చూపు

మొక్కల నాటే విషయంలో మంత్రి హరీశ్‌రావుకు చాలా ముందుచూపు ఉంది. ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి పెద్దఎత్తున మొక్కలను నాటుతూనే ఉన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు నియోజకవర్గంలో మొక్కలు నాటడానికి ప్రణాళిక రూపొందిస్తారు. అధికారులను, ప్రజలను, నాయకులను అప్రమత్తం చేస్తారు. నాటిన మొక్కలు ఎండిపోకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటు ఉంటారు. ఒకప్పుడు ఆయన ఆధ్వర్యంలో నాటిన మొక్కలు ఇప్పుడు పట్టణానికి శోభను తీసుకొస్తున్నాయి.

స్మృతిలో ఓ మొక్క

పుట్టిన రోజు మొక్క నాటడం ఒక నూతన ఒరవడి అయితే... మరణించిన వారికి గుర్తుగా మొక్క నాటాలని మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటలో స్మృతివనం ఏర్పాటు చేశారు. చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్క నాటాలని మంత్రి ఇచ్చిన సూచనలను ప్రజాప్రతినిధులతో పాటు ప్రజలు పాటిస్తున్నారు. వారి కుటుంబీకులు ఎవరైన చనిపోతే గుర్తుగా మొక్కను నాటి సంరక్షిస్తున్నారు. ఇలా పుట్టిన రోజు సందర్భాన్ని పురస్కరించుకుని, చనిపోయిన వారిని స్మరించుకుంటూ మొక్కలు నాటుతున్నారు జనమంతా. ఇక కొందరు మొక్కను నాటి సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. ఇది మరికొందరిలో స్ఫూర్తిని నింపుతోంది. చాలా మంది మొక్కలు నాటడానికి ప్రేరణ ఇస్తోంది. ఈ మొక్కలు నాటే విషయాన్ని మంత్రికి పోస్ట్ చేయడంతోనే వారిని అభినందించి మరింత పోత్సాహం ఇస్తున్నారు. దీంతో మొక్కలు నాటడం ఉద్యమంలా కొనసాగుతోంది. ప్రతి ప్రాంతం పచ్చని చెట్లతో శోభను సంతరించుకుంటోంది.

మొక్కలతోనే బతుకుదెరువు



మొక్కలతోనే మానవ మనుగడ సాగుతుంది. వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారు. పుట్టిన రోజున కేక్ కట్ చేయడం, బోకేలు ఇవ్వడం, స్వీట్లు పంచడమే కాకుండా మొక్కలు నాటాలి. దీని వల్ల వర్షాలు కురిసి మానవ జీవనం ఆనందంగా సాగుతుంది. మనిషి పుట్టిన తర్వాత వారిని వేసే తొట్టెలకు కట్టెనే, మనిషి చనిపోయినా అంతిమయాత్రలో పాడెకు కట్టెనే వాడుతాం. కావున కట్టె ప్రాధాన్యత మరిచిపోకుండా అందరూ మొక్కలు నాటి సంరక్షించాలి.

\- హరీశ్‌రావు, భారీనీటిపారుదల శాఖ మంత్రి







స్మృతి వనంలో మొక్కను నాటిన కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి కుటుంబీకులు (ఫైల్), పుట్టిన రోజు సందర్భంగా మొక్కను నాటుతున్న నాయకం వెంకటేశ్ (ఫైల్), మొక్కను నాటుతున్న అనన్యారెడ్డి(ఫైల్)

బొల్లారంలో ఒడిషావాసులు నిర్మించుకుంటున్న సూర్య భగవాన్ దేవాలయం



బొల్లారం..

అందరికీ ఆశ్రయమిస్తోంది

- మినీ ఇండియాగా మారిన జిన్నారం మండలంలోని బొల్లారం
- దేశంలోని పలు ప్రాంతాల ప్రజలకు ఆవాసం
- పరిశ్రమల్లో ఉపాధి, వ్యాపారాలు చేసుకుంటూ జీవనం
- భారీ పారిశ్రామికీకరణతో ప్రపంచస్థాయి గుర్తింపు
- అన్ని ప్రాంతాల సంప్రదాయాలతో నిత్యం పండుగ వాతావరణం

జిన్నారం: దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు ఒకే చోట కనిపిస్తే విశేషంగా భావిస్తాం. కానీ ఒక గ్రామంలోనే వేల సంఖ్యలో అలాంటి జనం నివాసం ఉండటం ప్రత్యేకమనే చెప్పాలి కదా. దేశంలోని అనేక రాష్ట్రాలకు చెందిన ప్రజలకు ఉపాధి, ఆశ్రయం కల్పిస్తోంది పారిశ్రామిక గ్రామం బొల్లారం. అందుకే ఈ గ్రామాన్ని మినీ ఇండియాగా పిలుస్తారు. ఇక్కడ పరిశ్రమల్లో ఉపాధి పొందే కార్మికులు, రహదారులపై చిరు వ్యాపారాలు చేసేవారు, వస్త్రాలు, ఎలక్ట్రానిక్ షాపులు, స్వీట్‌కొట్లు, తోపుడు బండ్లు నిర్వహించే వారంతా స్థానికేతరులే.

విభిన్న ప్రాంతాల వారికి ఆశ్రయం

జిన్నారం మండలంలోని బొల్లారం పరిధిలో 250కు పైగా పరిశ్రమలుంటాయి. ఇక్కడ 50 వేల జనాభా ఉంది. 18 కాలనీలతో మినీ పట్టణాన్ని తలపిస్తుంది. స్థానికంగా వివిధ పరిశ్రమలు, స్వయం ఉపాధి రంగాల ఆధారంగా 40 వేలకు పైగా స్థానికేతరుల జీవిస్తున్నారు. దేశంలోని అన్ని ప్రాంతాల ప్రజలు ఒకే చోట నివాసం ఉండటంతో ఏడాది పొడుగునా ఇక్కడ వైవిధ్యం కనిపిస్తుంది. రాష్ట్ర రాజధానికి అతి సమీపంలో ఉన్న బొల్లారం ఇతర ప్రాంతాల ప్రజల జీవనాధారంలా మారింది. ఇక్కడ పరిశ్రమలే అన్ని ప్రాంతాల ప్రజలకు కేంద్రంగా మారాయి. వేల సంఖ్యలో కుటుంబాలు ఇక్కడ నివాసం ఉండటంతో నిత్యం రద్దీగాను ఉంటుంది. ఇక స్థానికంగా నివాసం ఉండే ఇతర ప్రాంతాల వారి పండుగలు, సంస్కృతి సంప్రదాయాలతో తరచూ ఏదో ఓ కార్యక్రమాలు కొనసాగుతుంటాయి. ఇక్కడ నివాసం ఉండే ఒడిశా వాసులు సుమారు రూ.2 కోట్లు వెచ్చించి చేపట్టిన పూరీ జగన్నాథ స్వామి ఆలయం పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. అదే విధంగా బీహార్‌వాసులు సూర్య భగవాన్ దేవాలయం వద్ద ఏటా హరేరామ హరే కృష్ణ భజన ఉత్సవ కార్యక్రమాలు చేపడుతుంటారు. ఇక కర్నాటక, కేరళ, తమిళనాడు, అసోం, పశ్చిమబెంగాల్, రాజస్థాన్, గుజరాత్, మహరాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల ప్రజల తమ సంప్రదాయ పండగలను ఘనంగా నిర్వహిస్తుంటారు.

పరిశ్రమలతో ప్రపంచ స్థాయిలో గుర్తింపు

రాష్ట్రం, జిల్లాలోనే కాదు స్థానికంగా ఉన్న పలు ముఖ్యమైన పరిశ్రమలతో ఆసియా ఖండంలోనే బొల్లారం పేరెన్నిక గల ప్రాంతంగా గుర్తింపు పొందింది. ఇక్కడ ఉన్న పలు ఫార్మ పరిశ్రమలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు సాధించాయి. ఇక జిల్లాలో అత్యధిక జనాభాతో పాటు, పరిశ్రమలు కలిగి ఏటా రూ. 5 కోట్ల వరకు ఆదాయం గల పంచాయతీగా రికార్డు కెక్కింది. రాజకీయంగాను జిల్లా, మండల స్థాయిలో బొల్లారానికి ప్రత్యేకతలు ఉన్నాయి. జిన్నారం మండలంలో 20 ఏళ్లుగా మండల స్థాయి ముఖ్యమైన స్థానాలు ఈ గ్రామ నాయకులే చేపడితే 9 మంది ఎంపీటీసీలతో ఎంపీపీ సీటును నిర్ణయించే స్థాయిలో ఉంది. ఆర్థిక, అంగబలం గల నాయకులుగా ఇక్కడి రాజకీయ పార్టీల నాయకులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోను పేరొందారు. అనేక ప్రత్యేకతలుండడంతో బొల్లారం గ్రామానికి విశిష్ట ప్రాముఖ్యం ఏర్పడింది.

అందరి సంక్షేమమే ధ్యేయం



బొల్లారంలో దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలు జీవించటం ఆనందకరమం. స్థానికేతరులన్న భావనలు ఈ ప్రాంతంలో లేవు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన వందలాది కుటుంబాలకు చెందిన 1500 వందల మందికి స్థానికంగా స్వంత నివాసాలు ఏర్పాటు చేశాం. త్వరలో అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూం నివాసాలు కేటాయిస్తాం. పరిశ్రమలు, వ్యాపారాలు నిర్వహించే అందరికి పంచాయతీ తరఫున చేయూతను అందిస్తాం.

\- రోజారాణి, సర్పంచ్





బొల్లారం గ్రామం ఏరియల్ వ్యూ, స్థానికేతరులు నిర్వహించే దుకాణాలు

జంబ్లింగ్ వర్డ్స్

1. WLKA ▸
2. NGKI ▸
3. DMBU ▸
4. MEUT ▸

జంతర్‌మంతర్

1. ద్భుఅతం ▸
2. తణంక్ష ▸
3. త్తిడిఒ ▸
4. సంవికా ▸

చెప్పగలరా?

పాలులో ఉన్నా కానీ వేలులో లేను
యతిలో ఉన్నా కానీ గతిలో లేను
సందులో ఉన్నా కానీ విందులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

మనం ఉన్నతంగా ఎదగడానికి, నష్టపోవడానికీ కారణం మన ఆలోచనలే.

రోబోల రికార్డ్ బ్రేక్ డ్యాన్స్

రోబో స్టెప్పు వేస్తే.. అదిరి పోతుంది కదూ! మరి ఒకేసారి వెయ్యికి పైగా రోబోలు కదం తొక్కితే.. డ్యాన్సులు చేసి అదరగొడితే అద్భుతం కదా! ఒకే సైజులోని రోబోలన్నీ కాలంలో ఒకే రీతిలో డ్యాన్స్ చేసి 'గిన్నిస్ పుటల్లో' స్థానం పొందాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో అభివృద్ధి పరిచిన 1069 రోబోలు విభిన్నంగా డ్యాన్స్ చేసి చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రపంచ రికార్డును సాధించి గిన్నిస్ పుటలకెక్కాయి. డబ్ల్యు.ఎల్ ఇంటెలిజెంట్ టెక్నాలజీ కంపెనీ లిమిటెడ్ వీటిని రూపొందించింది. 'వన్ గ్రూప్ కంట్రోల్ సిస్టమ్' ప్రోగ్రామ్ ఆధారంగా ఇవి ఏకకాలంలో డ్యాన్స్ చేశాయి. చిందులతో కదం తొక్కిన ఆ రోబోల పేరు 'దోబి'. చైనాలో గతంలో జరిగిన బీర్ ఫెస్టివల్ సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో 1007 రోబోలు బ్రేక్ డ్యాన్స్ చేసి గిన్నిస్ రికార్డు సృష్టించాయి. ఆ రికార్డును 'దోబి' రోబోలు ప్రస్తుతం బద్దలుకొట్టాయి. ఈ దోబి రోబోల ఎత్తు - 47.3 సెంటిమీటర్లు. ఇవి పాటలు పాడటంతో పాటు, ఫుట్‌బాల్ కూడా ఆడతాయి. కుంగ్‌ఫూ కూడా చేయడం విశేషం. వీటి డ్యాన్సింగ్ వీడియోను యూట్యూబ్‌లో గంట వ్యవధిలోనే లక్షల మంది చూశారు.



మీకు తెలుసా?

షాంఘై ఎక్స్‌పో పార్క్‌లో గత సంవత్సరం జరిగిన 'ఫ్రాన్స్ నేషనల్ పెవిలియన్ డే'లో సందర్శకులను అలరించేందుకు నిర్వాహకులు 20 రోబోలతో డ్యాన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాదు వాటితో సాకర్ కూడా ఆడించారు.



'రోబో' స్టెప్పుల రికార్డు

ప్రభుదేవా డ్యాన్స్ మెరుపులు, చిరంజీవి స్టెప్పులు అందరికీ తెలుసు. మరి చిందులేసే రోబోలు తెలుసా? చైనా కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా 540 రోబోలు ఒకే వేదికపై డ్యాన్సులు చేసి అలరించాయి. అంతేకాదు ప్రపంచంలోనే అత్యధిక మంది వీక్షించిన టీవీ ప్రోగ్రామ్‌గా అది రికార్డులకెక్కింది. రోబోలు చిందేస్తుంటే 26 డ్రోన్లు ఆ నృత్యాన్ని వీడియో తీశాయి. చైనా సెంట్రల్ టెలివిజన్(సీసీటీవీ) ఈ కార్యక్రమాన్ని ప్రసారం చేయగా 70 కోట్ల మంది వీక్షించటం విశేషం. ప్రపంచంలోనే అత్యధిక ప్రజలు చూసిన కార్యక్రమంగా రోబో డ్యాన్స్ నిలిచింది. సాహిత్యాన్ని, సంగీతాన్ని అనుసరించి కొరియోగ్రాఫర్లు డ్యాన్స్ కంపోజ్ చేస్తారు. అదే విధంగా రోబోలు సంగీతానికనుగుణంగా నృత్యం చేసేలా వీటిని రూపొందించారు. 'ప్రతి రోబోలో 16 స్టీరింగ్ ఇంజిన్లు ఉన్నాయి. మానవుడి తల, కాళ్లు, చేతులు ఏ విధంగా అయితే కదుపుతారో అదే విధంగా రోబోలు కదలడానికి వీలుగా ఈ స్టీరింగ్ ఇంజిన్స్ ఉపయోగపడతాయి.

రోబోట్ డ్యాన్స్

రోబోలను ఇమిటేట్ చేస్తూ చేసే డ్యాన్సే 'రోబోట్ డ్యాన్స్'. మైఖేల్ జాక్సన్‌తో ఈ డ్యాన్స్ బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. 'డ్యాన్సింగ్ మెషిన్' పాటలో - మైఖేల్, తన సోదరులతో కలిసి 'రోబోట్ డ్యాన్స్' చేశారు. 'బిల్లి జీన్' అనే పాటలో కూడా 'రోబోట్ డ్యాన్స్' చేసి అలరించాడు.


మెల్‌బోర్న్ యూనివర్సిటీలో 'రోబోగాల్స్' అనే బృందం, 318 మంది 'రోబోట్ డ్యాన్స్' చేసి వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందారు.

ఔనా!



వాసన పసిగట్టే శక్తి శునకాల కన్నా, చీమలకే ఎక్కువ.

బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



నవ్వుల్ నవ్వుల్

అప్పారావు : ఏరా! వెళ్లినప్పుడు నాలుగు గంటల్లో విజయవాడ వెళ్లావు కదా! వచ్చేటప్పుడు ఎనిమిది గంటలు పట్టిందేం?

సుబ్బారావు : కారు తయారు చేసిన వెధవ ఎవడో గానీ, ముందుకు వెళ్లడానికి నాలుగు గేర్లు ఇచ్చాడు. వెనక్కి రావడానికి రెండు గేర్లు మాత్రమే ఇచ్చాడు రా!

అప్పారావు : !!!!!!!!

రంగులు వేయండి



టంగ్ ట్విస్టర్స్

1. Upper roller lower roller Upper roller lower roller. ..
2. Swan swam over the sea,
   Swim, swan, swim!
   Swan swam back again
   Well swum, swan!
3. I saw a saw that could out saw any other saw I ever saw.

చుక్కలు కలపండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. WALK 2. KING 3. DUMB 4. MUTE
జంతర్‌మంతర్ : 1. అద్భుతం 2. తక్షణం 3. ఒత్తిడి 4. వికాసం
చెప్పగలరా? : పాయసం

మీకు తెలుసా?



ప్రపంచంలో రెండు శాతం మందికి మాత్రమే ఆకుపచ్చ రంగు కళ్లు ఉంటాయి.

విజయవంతమైన 2వ వారం



ASIAN Laxmikala CINEPRIDE - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
ASIAN GPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.30,7.30,10.30
ASIAN అత్తాపూర్ 10.40,1.40,4.20,7.40,10.30
ASIAN RADHIKA కాప్రా 10.30,1.25,7.25,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00,9.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.30,1.30,4.40,7.20,10.20
ASIAN SHAH SHAHENSHAH ఎ/సి - చింతల్ 11.15,6.15
PRASADS 10.45,2.30,5.00,7.30,10.30
PVR INORBIT MALL 10.20,1.30,4.40,7.50,11.00
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.30,7.30,11.00
PVR CENTRAL MALL ఎ/సి - 10.20,1.30,7.50,11.00
PVR FROUM MALL 10.20,11.15,1.30,4.40,7.50,10.20,11.00
INOX GVK 11.15,1.00,4.10,7.25,10.40
INOX MP MALL 10.50,12.55,4.00,7.05,10.10
BIG Cinemas AMEERPET 10.10,4.00,7.10,10.20
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.50,4.30,7.10,10.30
Cinépolis KUKATPALLY 11.10,1.50,4.30,7.15,10.25
Cinépolis CCPL - MALKAJGIRI 10.10,1.15,4.20,7.25,10.30
Cinépolis ATTAPUR 10.40,1.40,4.20,7.40,10.30
TIVOLI SECUNDERABAD ఎ/సి - 1.20,7.00,10.15
Cine Planet కోంపల్లి 10.30,1.30,4.30,7.30,10.20
MIRAJ CINEMAS 11.30,2.30,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX LBNAGAR 11.00,4.30,7.30,10.00
ASIAN - హన్మకొండ 10.40,1.40,4.40,7.30,10.25
GEETHA ASIAN - నిజామాబాద్ 10.30,1.30,4.20,7.20,10.30
S2 CINEMAS WARANGAL - వరంగల్ 12.45,3.55,7.05,10.15
SVC ప్రతిమ - కరీంనగర్ 11.00,7.35

శాంతి 70 - నారాయణగూడ
11.15,2.15,6.00,9.00

అర్జున్ - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30
రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ప్రశాంత్ - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC **మహాలక్ష్మి** కాంప్లెక్స్ - కొత్తపేట
11.15,2.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం
11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
11.00,2.00,6.00,9.00
నాగేంద్ర - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
రంగ 70 ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
శారద 70 ఎ/సి - కాప్రా
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
11.15,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్
11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్
11.00,2.00,6.00,9.00
సెన్సేషన్ ఇస్నాపూర్ - ఖైరతాబాద్
11.00,2.00,6.00,9.00
నర్తకి 70 ఎ/సి - అల్వాల్
11.30,2.30,6.30,9.30
ఆరాధన ఎ/సి - తార్నాక
11.00,2.00,6.00,9.00
BR హైటెక్ - మాదాపూర్
11.00,2.00,6.00,9.00
విజేత 70 ఎ/సి - బోరబండ
11.00,2.00,6.00,9.00
సూపర్ ఎ/సి - బాలాపూర్
11.00,2.00,6.00,9.00
రుక్మిణి ఎ/సి - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
సంతోష్ - ఇబ్రహీంపట్నం
11.00,2.00,6.00,9.00
శ్రీప్రేమ ఎ/సి - తుక్కుగూడ
11.00,2.00,6.00,9.00

ఈ నెల 25న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్	BVK MULTIPLEX విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA CINEMAS స్వప్నమాల్ ఎ/సి - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	మరియు మీ అభిమాన థియేటర్లలో

నేడే చూడండి



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
11.00,2.00,6.00,9.00

శ్రీక్రిష్ణ - మహబూబ్‌నగర్ | **తిరుమల** - కరీంనగర్ | **ఆదిత్య** 70 ఎంఎం - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ
11.00,2.00,6.00,9.00

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.45,1.00,3.15,5.30,11.00	సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.30,2.10,4.55,7.40,10.20	సినీటౌన్ ఎ/సి - మియాపూర్ 11.30AM & 6.30PM
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 11.00,1.35,2.55,4.50,7.45,10.40	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 11.40,2.00,4.55,7.25,9.45	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్ 11.00AM & 4.30PM
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.10,1.40,5.00,10.20	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 12.00,2.20,4.55,7.50,9.50	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్ 11.00AM & 7.45PM
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.30,2.25,7.40,10.30	బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట 11.30,5.00,10.50PM	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్ 1.50 & 10.40PM
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 1.35 & 8.00PM	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 12.00,5.20,10.40PM	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట 2.30 & 9.20PM
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.35,2.10,5.30,7.45,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.10,7.50,10.30PM	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,3.05,8.00,10.20	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి 11.00AM & 10.25PM	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
		ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్

హిందీ వెర్షన్:

సంతోష్ 70 ఎంఎం - అబిడ్స్ 11.30,2.30,6.15,9.15 | **శ్రీరామా** ఎ/సి - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

ఇంద్ర స్వప్న మాల్ - బీదర్ | ముక్తా ఎ2 సినిమాస్ - గుల్బర్గా | శెట్టి మల్టీప్లెక్స్ - గుల్బర్గా | మీరా సినిమా - గుల్బర్గా

A WARNER BROS. PICTURES RELEASE

ఈనెల 24న
బ్రహ్మాండమైన విడుదల



సంధ్య
70 ఎంఎం ఎ/సి
ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	T ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	ASIAN లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
BIG Cinemas బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
BIG Cinemas లియోనియో - శామీర్‌పేట్	MULTIPLEX BVK విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	S2 ఎస్2 సినిమాస్ - వరంగల్
MIRAJ మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	

మరియు మీ అభిమాన థియేటర్లలో

విజయవంతమైన 2వ వారం



సంధ్య
35 ఎంఎం -ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.00,6.00,9.00
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.00,9.00
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00
SVC సంగీత - ఆర్.సి.పురం 11.30,2.30,6.30,9.30
కోణార్క్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.00,2.00,7.45,10.45
PVR INORBIT MALL మాదాపూర్ - 1.40,10.40
PVR RK COMPLEX బంజారాహిల్స్ - 10.50,4.10
PVR CENTRAL MALL పంజాగుట్ట ఎ/సి - 1.45,10.30
PVR FROUM MALL 11.05,4.20,7.30,10.45
INOX GVK ఎ/సి - 1.35,4.25,10.15
INOX M.P. Mall కాచిగూడ ఎ/సి - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 4.20,10.20
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 10.20PM
Cinépolis KUKATPALLY ఎ/సి - కూకట్‌పల్లి 2.15,7.40
Cinépolis CCPL - MALKAJGIRI ఎ/సి - మల్కాజ్‌గిరి 1.35,7.40
Cinépolis ATTAPUR అత్తాపూర్ 10.20,4.20,7.15
ASIAN GPR MULTIPLEX KUKATPALLY ఎ/సి - 10.50,4.30,10.20
ASIAN CINEMAS ATTAPUR 10.50,4.30,7.30
ASIAN RADHIKA MOVIEPLEX కాప్రా - 10.50,4.25,10.20
ASIAN CINE SQUARE UPPAL 10.40,1.40,7.40,10.30
Cine Planet 10.35,4.25,7.10
MIRAJ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 10.30,7.40
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR 11.00,2.00,10.20
ASIAN CINEMAS హన్మకొండ - 10.40,4.30,10.25
GEETHA ASIAN నిజామాబాద్ - 1.40,4.30,7.40
SVC ఎ/సి - కరీంనగర్ 4.30,10.25
S2 - వరంగల్ 12.10,3.15,6.25,9.40

శ్రీరాములు - మూసాపేట
11.30,2.30,6.30,9.30
సినీటౌన్ - మియాపూర్
11.15,6.15 PM
శివ - దిల్‌సుఖ్‌నగర్
11.15,6.15 PM
షా - హెచ్‌ఎంటి చింతల్
2.15,9.15 PM
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
11.15,2.15,6.15,9.15
మంజు - సికింద్రాబాద్
11.00,2.00,6.00,9.00
SVR శివశక్తి - కాప్రా
11.00,2.00,6.00,9.00
భుజంగ ఎ/సి - జీడిమెట్ల
11.00,2.00,6.00,9.00
ఇంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్
12.00,3.00,7.00,10.00
శ్రీకృష్ణ ఎ/సి - ఉప్పల్
11.00,2.00,6.00,9.00
విష్ణు ఎ/సి - వనస్థలిపురం
11.15,2.15,6.15,9.15

గెలాక్సీ ఎ/సి - టోలిచౌకి
11.00,2.00,6.00,9.00
SVసినీస్క్వేర్ - పటాన్‌చెరు
11.00,2.00,6.00,9.00
స్వప్న 70 - కాటేదాన్
11.15,6.00,9.00
వెంకటేశ్వర - మేడ్చల్
11.00,2.00,6.00,9.00
సత్యం ఎ/సి - అమీర్‌పేట్
11.45,2.45,6.45,9.45
శివరంజిని డీలక్స్ - ఇస్నాపూర్
11.00,2.00,6.00,9.00
కళ్యాణి - బోయిన్‌పల్లి
11.00,2.00,6.00,9.00
వైజయంతి - నాచారం
11.00,2.00,6.00,9.00
లక్ష్మి ఎ/సి - శంషాబాద్
11.30,2.15,6.30,9.15
వెంకటసాయి - కీసర
11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 ఎంఎం ఎ/సి- ఆర్.టి.సి క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 1.45,8.15
PVR మాదాపూర్ - 11.05,2.10,7.45
PVR బంజారాహిల్స్ - 10.25,4.25
PVR పంజాగుట్ట - 12.00,4.10
PVR 10.35,1.15,7.25,10.15
INOX బంజారాహిల్స్ - 4.25,10.25
INOX కాచిగూడ - 4.30,10.30
BIG Cinemas AMEERPET అమీర్‌పేట్ - 10.20,5.00
BIG Cinemas SHAMEERPET శామీర్‌పేట్ - 2.20,7.50
Cinépolis KUKATPALLY కూకట్‌పల్లి ఎ/సి - 1.55,7.30
Cinépolis CCPL - MALKAJGIRI మల్కాజ్‌గిరి - 11.10,5.00,10.55
Cinépolis ATTAPUR అత్తాపూర్ ఎ/సి - 1.55,7.30
ASIAN MULTIPLEX కూకట్‌పల్లి - 1.40,7.40
ASIAN అత్తాపూర్ ఎ/సి - 1.40,7.20
ASIAN RADHIKA కాప్రా ఎ/సి - 4.40,10.40
ASIAN CINE SQUARE ఉప్పల్ - 10.50,4.30,10.30
Cine Planet కొంపల్లి - 1.25,4.15,10.15
MIRAJ - దిల్‌సుఖ్‌నగర్ 10.45,5.15
T ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్ 11.15,6.15
MULTIPLEX BVK L.B.NAGAR ఎ/సి - 2.00,4.40,7.30
ASIAN హన్మకొండ - 1.40,7.40
GEETHA ASIAN నిజామాబాద్ - 1.30,10.20
SVC కరీంనగర్ - 6.15,9.15
S2 వరంగల్ - 12.40,3.45,9.20

లక్ష్మీకళ ఎ/సి - మూసాపేట 11.15,2.45,6.15,9.45
టివోలి ఎక్స్‌ట్రీమ్ - సికింద్రాబాద్ 2.00,4.50,7.40
సినీటౌన్ మల్టీప్లెక్స్ ఎ/సి - మియాపూర్ 2.15,9.45
గంగ మల్టీప్లెక్స్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.15PM
షెహెన్ షా 70 ఎ/సి - హెచ్ఎంటి చింతల్ 2.30,9.30
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 11.152.15,6.15,9.15
శ్రీలత - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 35 ఎంఎం ఎ/సి - కాటేదాన్ 11.15,2.15,6.00
జగదాంబ ఎ/సి - ఘట్‌కేసర్ 11.00,2.00,6.00,9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00,2.00,6.00,9.00
సెలక్ట్ ఎ/సి - మచ్చబొల్లారం 12.00,3.00,7.00,10.00
జ్యోతి ఎ/సి - ఐడిఏ బొల్లారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00,2.00,6.00,9.00
విమల్ ఎ/సి - బాలానగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ ఎ/సి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30
కృష్ణ సినిమా - నాగారం 11.00,2.00,6.00,9.00
ముకుంద్ ఎ/సి - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

తెలుగు ప్రేక్షకుల్ని ఫిదా చేస్తున్న BLOCKBUSTER



సుదర్శన్ 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

PRASADS 11.30,5.00,8.15
PVR - మాదాపూర్ 1.00,7.25
PVR - బంజారాహిల్స్ 4.00PM
PVR - పంజాగుట్ట 11.00AM, 7.15PM
PVR - కూకట్‌పల్లి 11.00,7.45,10.30
BIG Cinemas AMEERPET ఎ/సి - అమీర్‌పేట్ 7.30PM
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి 4.50PM
Cinépolis - మల్కాజ్‌గిరి 4.40PM
Cinépolis ATTAPUR - అత్తాపూర్ 7.35PM
TIVOLI 11.00,10.00PM
Cine Planet - కొంపల్లి 1.50,7.40PM
MIRAJ మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్ 4.40PM
ASIAN CINE SQUARE - ఉప్పల్ 1.45,7.45
T ఇసిఐఎల్ - 2.15,9.15
INOX - బంజారాహిల్స్ 2.25,7.25
INOX ఎంపి - కాచిగూడ 4.20PM
ASIAN MULTIPLEX - కూకట్‌పల్లి 7.30PM
ASIAN - అత్తాపూర్ 1.30PM
ASIAN RADHIKA - కాప్రా 1.40,7.30
ASIAN - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
MULTIPLEX BVK L.B.NAGAR - ఎల్‌బినగర్ 2.00,7.30
Cinetown - మియాపూర్ 2.30PM
ASIAN - హన్మకొండ - 4.50PM
GEETHA ASIAN నిజామాబాద్ - 4.40PM
S2 ఎస్2 సినిమాస్ - 2.05,7.35

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట 11.30,2.30,6.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
మహేశ్వరి- మహేశ్వరం 11.00,2.00,6.00,9.00

SVC ప్రతిమ - కరీంనగర్ | SVC దేవి - జనగాం | SVC రామకృష్ణ - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
సీతారామా - మణుగూరు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్
ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్

మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
లక్ష్మీ ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి




సంగారెడ్డి కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

కార్మిక సంక్షేమాన్ని

ప్రభుత్వాలు విస్మరించాయి

- శ్రామిక హక్కుల కోసం ఐక్య పోరాటాలు
- కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించాలి
- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు

సంగారెడ్డి రూరల్: పెట్టుబడిదారులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొమ్ముకాస్తూ కార్మిక వర్గానికి తీరని అన్యాయం చేస్తున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు చుక్క రాములు విమర్శించారు. సంగారెడ్డిలోని కేవల్ కిషన్ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమాన్ని విస్మరించాయని విమర్శించారు. టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో తీవ్ర నిర్లక్ష్యం వహిస్తోందని ఆరోపించారు. 52 సంస్థల జీవోల కాలపరిమితి ముగిసినా వాటిని సవరించకుండా కాలయాపనన చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. కాంట్రాక్ట్ కార్మికులను క్రమబద్ధీకరించి కనీస వేతనాలు రూ.18వేలు అమలుచేయాలని డిమాండ్ చేశారు. తమ హక్కులను కాపాడుకునేందుకు కార్మికులు ఐక్య పోరాటాలు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. సెప్టెంబర్ 19న నిర్వహించే రాష్ట్ర వ్యాప్త సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాములు కోరారు. ఈ సమావేశంలో సీఐటీయూ నాయకులు మల్లేశం, సాయిలు, బాగారెడ్డి, ప్రసన్న, మోహన్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, దయానంద్, అశోక్, బాల్‌రాజ్, చంద్రయ్య పాల్గొన్నారు.





పాత రూ. 50 నోట్లు చెల్లుతాయి



- స్పష్టం చేసిన బ్యాంకర్లు
- కొత్త నోట్ల ప్రకటనతో ప్రజల్లో చర్చ

మెదక్ అర్బన్: రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా నూతనంగా రూ. 50 నోట్లను చలామణిలోకి తీసుకొస్తున్న క్రమంలో పాత నోట్లు రద్దవుతా యనే అపోహలు ప్రజల్లో ఊపందుకుంది. కానీ పాత రూ. 50 నోట్లు కూడా కొనసాగుతాయని బ్యాంకర్లు స్పష్టం చేశారు. ఆర్‌బీఐ భారత సంస్కృతితో నూతనంగా రూ. 50 నోట్లు రూపొందించే చర్యలు చేపట్టింది. మహాత్మా గాంధీ నూతన సిరీస్‌లో ఈ నూతన నోట్లను రూపొందించింది. ఫ్లోరోసెంట్ బ్లూ (నీలిరంగు)తో భారతీయ సాంస్కృతిక వారసత్వాన్ని ఓ వైపు ప్రతిబింబించే విధంగా హంపీరథం, స్వచ్ఛభారత్ లోగో మరోవైపు మహాత్మాగాంధీ ఫొటో, అశోకస్తంభం, చిహ్నం ఉండే విధంగా రూపొందిం చారు. కొత్త నోట్లతో పాటు పాత నోట్లు కూడా చెల్లుబాటవుతాయని ఆర్‌బీఐ స్పష్టం చేసింది. కొత్త నోట్లు విడుదల కాగానే పాత నోట్లు రద్దవు తాయని ప్రజలు జోరుగా చర్చించుకుంటున్నారు. పాత నోట్లను చిల్లర వ్యాపార దుకాణాల వారు, చిరు వ్యాపారస్థులు, హోటల్ యాజమాన్యాలు పలు చోట్ల తిరస్కరిస్తున్నారని కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో కేంద్ర ప్రభుత్వం రూ. 1000, రూ. 500 నోట్లను రద్దు చేసి ఆ నోట్లను తమ ఖాతాల్లో బ్యాంకుల్లో డిపాజిట్ చేసుకునే విధంగా చర్యలు తీసుకుంది. దాదాపు రెండు నెలలు గడువిచ్చి పెద్ద నోట్లు కేవలం బ్యాంకు లు, అత్యవసర సేవలందించే సంస్థల్లో మాత్రమే చలామణి అయ్యే విధంగా నిర్ణయించింది. దీంతో ప్రజల వద్ద ఉన్న ఆయా పెద్ద నోట్లను వివిధ రకాలుగా డిపాజిట్ల రూపంలో చలామణి చేసుకున్నారు. ఆ తర్వాత రూ. 10 కాయిన్లు కూడా చెల్లవని ప్రచారం జరిగింది. ఆ కాయిన్లను వ్యాపా రులు ఇప్పటికీ తీసుకోవడం లేదు. ప్రభుత్వ సంస్థలు, ఆర్టీసీ వంటి కార్పొ రేషన్లు ఈ కాయిన్లను తీసుకుంటున్నారు. కానీ ప్రైవేటు, చిరు వ్యాపా రులు తిరస్కరిస్తున్నారు. బ్యాంకుల్లో ఈ కాయిన్లు బస్తాలకు బస్తాలు మూలుగుతున్నాయి. దీంతో పలు బ్యాంకుల్లో ఈ కాయిన్లను అవసరాలకు వినియోగించుకోవాలని, బ్యాంకుల్లో తిరిగి జమ చేయరాదని అధికారులు, ఉద్యోగులు చెబుతున్నారు. దీంతో ఈ కాయిన్లు కూడా రద్దయ్యాయని ప్రచారం జరిగింది. బ్యాంకర్లు ఈ కాయిన్లు రద్దు కాలేదని పలు సంద ర్భాల్లో ప్రకటిస్తున్నా ప్రయోజనం కనిపించడం లేదు. ఇక తాజాగా రూ. 50 నోట్ల వంతు తెరపైకి వచ్చింది. ఇవి కొత్త నోట్లు వస్తున్నట్లు ఆర్‌బీఐ నుంచి ప్రకటన రావడంతో పాత నోట్లు చెల్లవనే ప్రచారం జరుగుతుంది.

ఎత్తు తగ్గింది

- ఇంజనీర్ల తప్పిదంతో ఆగిన నక్కవాగు బ్రిడ్జి పనులు
- అంచనా పెరగడంతో నిధుల కొరత
- మధ్యలోనే పనులను నిలిపివేసిన కాంట్రాక్టర్లు

పటాన్‌చెరు : ప్రాథమికంగా ఇంజనీర్లు చేసిన దారుణమైన తప్పిదంతో బ్రిడ్జి పనులు నత్తనడకన సాగుతున్నాయి. ప్రభుత్వ ఇంజనీర్లు శ్రద్ధ పెట్టకపోవడం, ఉన్నతాధికారుల పర్యవేక్షణలోపం ఫలితంగా కోట్లాది రూపాయల ప్రజాధనం వృథా అవుతోంది. పటాన్‌చెరు మండల పరిధిలోని చిట్కుల్, బచ్చుగూడెం గ్రామాల మధ్య ప్రవహిస్తున్న నక్కవాగుపై కోటిన్నర నాబార్డు నిధులతో నిర్మించ తలపెట్టిన భారీ హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం హాస్యాస్పదంగా తయారైంది. నిర్మాణ పనులు ప్రారంభమై ఏడాది దాటినా ముందుకు సాగడం లేదు. అందుకు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు చెబుతున్న కారణాలు వింతగా ఉన్నాయి. నిధులు సరిపోకపోవడం, అంచనా వ్యయం పెరిగిపోవడం వల్ల సదరు కాంట్రాక్టర్ పనులను మధ్యలోనే నిలిపివేశారు. పనులు పారంభమైన నెలల వ్యవధిలోనే అంచనా వ్యయం భారీగా పెరిగిపోయింది. సుమారు కోటి యాభై లక్షల వ్యయం అవుతుందని ముందుగా పీఆర్ ఇంజనీర్లు అంచనా వేశారు. ప్రజాప్రతినిధులు అట్టహాసంగా పనులకు శంకుస్థాపన చేశారు. వాగులో పిల్లర్లు వేయగానే కోటిన్నర నిధులు హరించుకుపోయాయి. ఇంజనీర్ల అంచనాకు జరుగుతున్న పనులకు ఎక్కడా పొంతన కుదరలేదు. సదరు కాంట్రాక్టర్ సైతం చేసేది లేక మధ్యలోనే పనులను నిలిపివేశారు. అంచనా వ్యయంలో కొద్దిపాటి వ్యాత్యాసాలు ఉండటం సర్వసాధారణం. కానీ పని సగం కూడా పూర్తికాక ముందే నిధులు హరించుకుపోవడం గమనార్హం. నక్కవాగుపై బ్రిడ్జిని పూర్తిచేయడం వల్ల అనేక గ్రామాలకు బచ్చుగూడెం, చిట్కుల్ మీదుగా ఇస్నాపూర్ జాతీయ రహదారికి రోడ్డు సౌకర్యం ఏర్పడుతుంది. సంగారెడ్డి వైపు వెళ్లే వారు చుట్టూ పటాన్‌చెరు మీదుగా ప్రయాణం చేయాల్సిన అవసరం లేకుండా ప్రయాణం చేసే అవకాశం ఏర్పడుతుంది. నక్కవాగుపై చిట్కుల్ శివారులో బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను తయారు చేసినపుడు అనేక గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పాషమైలారం పారిశ్రామిక వాడలో పనిచేసే వందలాది కార్మికులకు దగ్గరి దారి ఏర్పడిందని భావించారు. పనులు అర్ధాంతరంగా నిలిచిపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

బ్రిడ్జి డిజైన్ సైతం పలు విమర్శలకు గురవుతోంది. ఉధృతంగా ప్రవహించే నక్కవాగు సామర్థ్యానికి తగ్గట్టుగా బ్రిడ్జి నిర్మాణం జరగలేదన్న ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. వాగులో వేసిన పిల్లర్లు ఎత్తు మరింత పెంచాల్సిన అవసరం ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరద ఉధృతికి పిల్లర్లు మునిగిపోయాయి. మహా అంటే ప్రస్తుతం వేసిన పిల్లర్లపై మరో మూడు ఫీట్ల ఎత్తులో సిమెంట్ స్లాబ్ ప్లేట్‌లను వేస్తారు. భారీ వరదలు వస్తే బ్రిడ్జి అడ్డుగోడను తాకుతూ నీరు ప్రవహిస్తుంది. దీంతో బ్రిడ్జిపై నుంచి నీరు ప్రవహించే అవకాశాలు లేకపోలేదు. అదే నక్కవాగుపై జాతీయ రహదారిపై నిర్మించిన బ్రిడ్జి పిల్లర్ల ఎత్తుకు ప్రస్తుతం చిట్కుల్ శివారులో నిర్మిస్తున్న బ్రిడ్జి పిల్లర్ల ఎత్తుకు ఎక్కడా పొంతన కుదరడం లేదు. పైగా మధ్యలో చిట్కుల్ శివారులో శేరిలింగంపల్లి, ఇసుకబావి మీదుగా పటాన్‌చెరు నుంచి డ్రైనేజీ నీటితో ఉధృతంగా వచ్చే చిన్నవాగు సైతం నక్కవాగులో కలుస్తుంది. దీంతో మరింత వరద ముప్పు ఏర్పడుతుంది. పంచాయితీరాజ్ ఇంజనీర్లు డిజైన్‌లో సైతం తప్పులు చేశారన్న అనుమానాలు బలపడుతున్నాయి. బ్రిడ్జి నిర్మాణంపై కమ్ముకున్న అనుమానాలపై జిల్లా పరిషత్తు స్టాండింగ్ కమిటీ సమావేశంలో సైతం చర్చకు వచ్చిందని తెలిసింది. రహదారులు, బిడ్జిలపై ప్రభుత్వం కోట్లు ఖర్చుచేస్తున్నా ఇంజనీర్ల అలసత్వం వల్ల నీరుగారిపోతున్నాయి.


పిల్లర్ల దశలోనే నిలిచిపోయిన నక్కవాగు బ్రిడ్జి


రోడ్డు కొట్టుకుపోవడంతో ఇబ్బంది పడుతున్న వాహనదారుడు

జోరు వాన

- జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా కురుస్తున్న వర్షాలు
- జిల్లాలో సగటున 43.0 మి.మీ
- అత్యధికంగా మెదక్‌లో 79.5 మి.మీ వర్షపాతం
- అల్పపీడన ద్రోణి ప్రభావమే కారణం

మెదక్ అర్బన్: అల్పపీడన ద్రోణి ప్రభావంతో మూడు రోజుల నుంచి జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షం కురుస్తుంది. శనివారం రాత్రి భారీ వర్షం కురిసింది. ఆదివారం ఉదయం నుంచి మోస్తరుగా మొదలై మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. అన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షం పడుతూనే ఉంది. జిల్లాలో సగటున 43.0 మి.మీ వర్షపాతం నమోదైంది. పట్టణంలో రాందాస్‌చౌరస్తా, ఆటోనగర్, జేఎన్‌రోడ్డు ప్రాంతాలన్నీ జల మయమయ్యాయి. రోడ్లపై నుంచి నీరు ప్రవహించింది. ఇన్ని రోజులుగా నీరు లేక బీడుగా ఉన్న పొలాలకు ఊపిరిపోసింది. జిల్లా అంతటా విరివిగా వానలు కురుస్తుండడంతో రైతన్నల్లో ఆనందం నెలకొంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు కురియగా, మరికొన్ని చోట్ల ముసురు పట్టుకుంది. అత్యధికంగా మెదక్‌లో 79.5 మి.మీ వర్షపాతం నమోదైంది. మండలాల వారీగా వర్షపాతం రేగోడ్ 70.75 మి.మీ, హవేళీఘణపూర్ 65.17 మి.మీ, పెద్దశంకరంపేట 64.4 మి.మీ, నార్సింగి 58.5, నిజాంపేట 56.2, టేక్మాల్ 53.2 మి.మీ, రామాయంపేట 50.4 మి.మీ, చేగుంట 48.35 మి.మీ, అల్లా దుర్గం 46.25 మి.మీ, పాపన్నపేట 42.4 మి.మీ, చిలప్‌చెడ్ 35.5 మి.మీ, కౌడిపల్లి 31.5 మి.మీ, తూప్రాన్29.45 మి.మీ, నర్సాపూర్ 25.75 మి.మీ, మనోహరాబాద్ 23.6 మి.మీ, శివ్వంపేట 23.4 మి.మీ, వెల్దుర్తి 22.6 మి.మీ, కొల్చారం 18.85 మి.మీ, చిన్నశంకరంపేట 15.6 మిల్లిమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

నల్లవాగుకు జలకళ

ప్రాజెక్టులోకి భారీగా చేరుతున్న వరదనీరు • పూర్తిస్థాయి నీటిమట్టం 1493 అడుగులు
ప్రస్తుత నీటిమట్టం 1491 అడుగులు • రైతుల హర్షం





సిర్గాపూర్ : జిల్లాలోని మధ్యతరహ ప్రాజెక్టు నల్లవాగు జలకళను సంతరించుకున్నది. శనివారం, ఆదివారం కురిసిన వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి ప్రాజెక్టులోకి భారీగా వరద నీరు చేరతుండడంతో నిండుకుండలా కనిపిస్తోంది. ప్రాజెక్టు పూర్తి నీటి మట్టం 1493 అడుగులు కాగా ప్రస్తుతం 1491 అడుగులకు చేరింది. ఇప్పటికే వరి సాగు చేస్తున్న రైతులు హర్షం వ్యక్తంచేస్తున్నారు. ఇటివలే కుడి, ఎడమ, ఎమర్జెన్సీ కాలువలకు మరమ్మతులు పూర్తి చేయడంతో ఖరీఫ్‌లో పంటలు వేసిన రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కల్హేర్ సమీపంలోని మహారాజు వాగు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న నల్లవాగు, కాకివాగు సంగమం

నిండుకుండను తలపిస్తున్న నల్లవాగు ప్రాజెక్టు